ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 22, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

కలెక్టర్ జితేష్ వి పాటిల్

8వ పేజీలో...

# తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసే వ్యాపారులపై.. నిఘా!

## కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు
## మద్దతు ధర ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

2వ పేజీలో...

ప్రభాతవార్త, కొత్తగూడెం : పత్తి పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైంది. ఆరుగాలం కష్టించి రైతులు పత్తి పంట సాగుచేశారు. అధిక వర్షాలతో కొంత మేరకు దిగుబడి తగ్గింది పెట్టుబడులు పెద్ద మొత్తంలో పెట్టారు ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో పత్తి రైతులు దిగాలు చెందుతు న్నారు. భారీ వర్షాలకు పత్తి పంటలో నీరు నిల్వ ఉంది. అధిక పదును ఉండడంతో మొక్కకు ఉన్న గూడా, పూత రాలిపోయింది. నీరు నిల్వ ఉన్న చోట పత్తి మొక్క మొదలు ఎండిపోయింది. దీంతో రైతులు నష్టపోయారు. వర్షాలకు పత్తి మొక్కలు ఒరిగి పోయాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడంతో పటుచోట్ల మొక్కలు చనిపోయాయి. వర్షాలకు గడ్డికూడా విపరీతంగా పెరిగింది. ఇదే పద్యంలో పచ్చ దోమ, తెల్ల దోమ, పురుగు ఉండడంతో చేనును రక్షిం చేందుకు విపరీతంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడ్డిని తొలగించేందుకు అధిక ఖర్చు వచ్చింది. యూరియా దుక్కి మందు పిచికారి చేశారు. ఎకరానికి 20 నుంచి 25 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు పేర్కొంటున్నారు.

పెద్దమొత్తంలో గూడ, పూత రాలడంతో ఎకరానికి దిగుబడి తగ్గి నష్టాలపాలు అవుతున్నామని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు ఎకరానికి 50 వేల వరకు పెట్టుబడి పెట్టారు. భారీ వర్షాలకు పత్తి పంట దెబ్బతిన్న మాట





# ఎమ్మెల్యే కోరం రాకతో పనుల్లో కదలిక

వేగంగా ఇల్లెందు అభివృద్ధి..
మూలన పడ్డ పనులకు మోక్షం..



8 లో..

# బరితెగించిన.. బాల పిశాచి



## ఇల్లందులో మైనర్ బాలుడి ఘాతుకం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లందులో ఓ మైనర్ బాలుడు ఎవరూ ఊహించని దారుణానికి ఒడిగట్టాడు. సభ్య సమాజం ఉలిక్కిపడేలా ప్రవర్తించాడు. అభంశుభం తెలియని ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. కత్తితో బెదిరించి మరో బాలికపైనా అఘాయిత్యానికి పాల్పడబోయాడు. ఆ బాలిక తప్పించుకొని తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో ఈ దారుణం వెలుగుచూసింది. ఇంతటి ఘోరానికి పాల్పడిన ఈ బాల పిశాచిని కాపాడటానికి కొందరు కుల పెద్దలు రంగప్రవేశం చేసి బాలికల తల్లిదండ్రులపై బెదిరింపులకు దిగారు. ఒత్తిడులకు తలొగ్గక బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో ఎట్టకేలకు సదరు మైనర్ బాలుడిపై ఫోక్సో కేసు నమోదు చేశారు.



2 లో..

ఇద్దరు మైనర్ చిన్నారులపై మైనర్ లైంగికదాడి
మరో చిన్నారిపైనా అఘాయిత్యానికి పాల్పడేందుకు యత్నం
చిన్నారి తప్పించుకుని విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన వైనం
నిందితుడిని తప్పించేందుకు పెద్దల పంచాయితీ
కులబహిష్కరణ చేస్తామంటూ బెదిరింపులు...
వినని తల్లిదండ్రులు
ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

# సైబర్ నేరాలబారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నిషేధిత గంజాయి రవాణాను అరికట్టడంలో పోలీసు అధికారుల తీరు ప్రశంసనీయం
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు




8 లో..

## తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసే వ్యాపారులపై నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

వాస్తవమేనని అధికారులు అంటున్నారు. వర్షాలకు నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. జిల్లాలో పత్తి పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైనందున కొనుగోళ్ల నిమిత్తం భారత పత్తి సంస్థ కసరత్తు చేస్తుంది. దళారుల చేతుల్లో రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నారు. వ్యాపారులు ఎక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ఈ ఏడాది పొడవు గింజ పత్తి క్వింటాకు రూ. 7,521, మధ్యస్థ గింజ పత్తి క్వింటాకు రూ. 7,121గా మద్దతు ధరలను ప్రకటించింది. మద్దతు ధరలు ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో క్వింటాల్కు 8000 నుంచి 10000 వరకు ధర పలుకుతుంది. కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన ధర కంటే ఇప్పుడు 2000 రూపాయలు వరకు అధికంగా మద్దతు ధర ఉండటంతో బహిరంగంగానే అమ్మేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. కొనుగోళ్లు ప్రారంభమైన తర్వాత మధ్య దళారీలు, వ్యాపరస్తులు, సిండికేట్గా మారి ధరలు తగ్గిస్తే రైతులు నష్టపోతారన్న ఉద్దేశంతో తొలిదశలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భారత పత్తి సంస్థ కృషి చేస్తుంది. ఏడి నియోజకవర్గాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారో మూడు నాలుగు రోజుల్లో స్పష్టత రానుంది. వర్షాలు కురిసినప్పటికీ ఉమ్మడి జిల్లాల్లో ఎకరానికి ఎనిమిది క్వింటాల నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పంటల సాగులో రైతులే ఎక్కువ శాతం రసాయనాలు కుమ్మరిస్తున్నారు. సేంద్రియ ఎరువుల కంటే రసాయనిక ఎరువుల వాడకమే ఎక్కువగా ఉండటంతో దిగుబడులే పరమావధిగా ఎరువులు కుమ్మరిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల పంటలకు ప్రతి సంవత్సరం ఆరు లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. కాంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వాడుతున్నారు. సేంద్రియ ఎరువుల వాడకం తగ్గటానికి పశుసంపద కూడా తగ్గడం కారణంగా చెప్పవచ్చు. వర్మీ కంపోస్టు వంటి ఎరువు అందుబాటులో లేకుండా పోతుంది. రైతులు అధిక దిగుబడి సాధించాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెంచుతూ పోతున్నారు. తప్ప అధిక రసాయనాలు వాడటంతో జరిగే నష్టాన్ని గమనించడం లేదు. భూమిలోఉన్న పోషకాలు ఏంటో తెలియక రైతులు పంట దిగుబడులు పెరుగుదల పైన దృష్టి సారించి ఎరువులు వాడకాన్ని ప్రతిఏటా పెంచుతూ పోతున్నారు. ప్రతి సంవత్సరం వేసవిలో రైతులు భూసార పరీక్షలు చేయించి ఫలితాల ఆధారంగా జీవన సంబంధ ఎరువులు వేసుకుంటే మంచిగా ఉంటుంది. వర్షాలు పడగానే పచ్చి రొట్ట జనుము వంటి వాటిని చల్లుకోవాలి. పెంచి కలియ దున్నితే అవసరమైన నత్రజని అందుతుంది. శాస్త్రవేత్తల సలహాలు కూడా తీసుకోవాల్సిన అవసరం రైతులపై ఉంది. ఏది ఏమైనప్పటికీ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే సేంద్రియ ఎరువుల వాడకాన్నిపెంచితేనే ఆశించిన పంట దిగుబడి పొంది పెట్టిన పెట్టుబడిరావడంతో పాటు రైతులకు లాభాలు వస్తాయి ప్రభుత్వము ఈ సారి ముందస్తుగానే మేల్కొని పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసే వ్యాపారులపై నిండిగా ఉంచినట్లు సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.



## పర్ణశాల పీహెచ్సీ ఆధ్వర్యంలో హెల్త్క్యాంపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పర్ణశాల పీహెచ్సీ వైద్యాధికారి డా. రేణుకారెడ్డి ఆధ్వర్యంలో గోవిందపురం గ్రామంలో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు చేపట్టిన వ్యాధి నిరోధిక టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అలాగే వైద్యఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత సీజనల్లో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన హెల్త్ క్యాంపులో 46 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వర పీడితులను నుంచి రక్తపూతలు సేకరించి రక్తపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.వీ. అమ్మాజీ, హెచ్.ఏ.నాగేశ్వరరావు, ఏఎన్ఎం సావిత్రి, నర్సమ్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బరితెగించిన బాల పిశాచి

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణంలోని నిర్వాసిత కాలనీలో శుక్రవారం ఓ మైనర్ కామపిశాచి పక్క ఇంట్లో ఆడుకుంటున్న ఇద్దరు మైనర్ చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అసలేం జరుగుతుందో కూడా తెలియని చిట్టితల్లులు ఏం చేయాలో తెలియని పరిస్థితి నుంచి తేలుకోకముందే చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడ్డట్టు సమాచారం. అంతటితో ఆగని మైనర్ కామపిశాచి మరో చిన్నారిని సైతం కత్తితో బెదిరించి అఘాయిత్యానికి పాల్పడబోగా ఆ చిన్నారి ఏడుస్తూ ఆ మృగం నుంచి తప్పించుకుపోయినట్లు అక్కడి వారే చిర్చించుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంతటి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చిన తరుణంలో సీడీపీవో అరుణకుమారి విచారణ నిమిత్తం చిన్నారుల తల్లిదండ్రులను విచారిస్తున్న సమయంలోనూ ఆ తల్లిదండ్రుల నోర్లను ముందుగానే మూయించిన పలువురు పెద్దమనుషులు ఏం జరగలేదని సాయంత్రం వరకు సీడీపీవో అధికారికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఐతే ఏమీ జరగలేదని లిఖిత పూర్వంగా రాసివ్వాలని కోరిన తరుణంలో పునరాలోచనలో పడ్డ తల్లిదండ్రులు భవిష్యత్తులో చిన్నారులకు ఏదైనా ఇబ్బందులు ఎదురైతే పరిస్థితి ఏంటని భావించారో తెలియదు కానీ తమ పిల్లలపై అత్యాచార యత్నానికి పాల్పడ్డట్టు మైనర్పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఓ ముగ్గురు చిన్నారులైతే అంతకర్కషంగా వ్యవహరించిన మైనర్ను తప్పించేందుకు ఆ కులానికే చెందిన పెద్దమనుషులు పెద్దరికంగా వ్యవహరించి మైనర్ను కాపాడే క్రమంలో ఏకంగా చిన్నారుల తల్లిదండ్రులను బెదిరించడంతో పాటుగా విషయాన్ని బయటకు చెబితే కులం నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మనవ మృగంలా మారిన మైనర్ పైశాచికత్వాన్ని సైతం కాపాడే దుస్థితి నేటి సమాజంలో ఉండటం నిజంగా సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా ఆ పెద్దమనుషులు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మైనర్పై ఫోక్సో కేసు నమోదు:**

బత్తుల సత్యనారాయణ, సిఐ ఇద్దరు మైనర్ చిన్నారులపై లైంగిక అత్యాచారానికి పాల్పడినట్లు మరో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడుతుండగా తప్పించుకుపోయిన సంఘటనకు సంబందించి చిన్నారుల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైనర్పై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మండల స్థాయి క్రీడాపోటీల్లో రాణించిన రాహుల్ విద్యార్థులు

చర్ల, ప్రభాతవార్త :

మండల పరిధిలో సత్యనారాయణపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్ర, శనివారం నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు బాలికల విభాగంలో అలాగే బాలుర విభాగంలో వివిధ విభాగాలలో సత్తాచాటి ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. క్రీడాపోటీల్లో రాణించిన విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్లను రాహుల్ విద్యాలయం చైర్మన్ డా.డీ.ఎన్.కుమార్తో పాటు ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలను తెలియజేశారు. క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, వారి అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను కనబరచడానికి ఎంతో దోహదపడతాయని, విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా క్రీడలలో సైతం రాహుల్ విద్యార్థులు రాణించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## విఘ్నేశ్వరుని సేవల్లో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరులను స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దర్శించి సేవించారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభించారు. ముందుగా సుభాష్నగర్లోని శ్రీశ్రీశ్రీ వినాయక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్తో కలిసి స్వామివారి అన్నదాన ప్రసాదం కార్యక్రమంలో పాల్గొని ప్రారంబించారు. ముదిరాజ్ బజార్లోని భద్రాద్రి యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్రా రాము, నక్కా ప్రసాద్, పంజా సునీల్, మల్లెల లోకేష్, కావురి గోపి, పెయింటింగ్ గోపి, ప్రసాద్, మహిళ నాయకురాలు కాసింబీ, అనురాధ, సత్యవాణి, మైథిలి బి తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న యర్రంపాడు, చెన్నంపాడు గ్రామాల్లో డా.దివ్యనయన ఆధ్వర్యంలో శనివారం వైద్యశిభిరంను ఏర్పాటు చేశారు. 8 మంది జ్వరపీడితుల వద్ద నుంచి రక్తనమూనా సేకరించి పరీక్షించారు. మలేరియా లేదని నిర్ధారణ చేసి చికిత్స అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేశారు. గర్భిణీ స్త్రీలు పరీక్షలు చేయించుటకు కొరకు ఆసుపత్రికి రావాలని, సురక్షిత కాన్పు కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సత్యనారాయణపురంకు రావాలని సూచించారు. అదేవిధంగా ఎన్సీడీ పరీక్షలు, ర్యాపిడ్ ఫీవర్ సర్వే, డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో బాబురావు, హెల్త్ సూపర్వైజర్ తిరుపతమ్మ, ఎం.హెల్.హెచ్.పీ పార్వతి, దీప్తి, మౌనిక, హెల్త్ అసిస్టెంట్లు రాజేశ్వరి, సుబ్బారావు, వర్రప్రసాద్, వేణు, ఆశా కార్యకర్త సోమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల సమస్యలు పరిష్కరించాలి

చర్ల ప్రభాతవార్త:




చర్ల మండలంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రగతిశీల మహిళా సంఘం చర్ల మండల కార్యదర్శి ఎస్కె మెహమధా మాట్లాడుతూ.. డ్వాక్రా మహిళల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. చనిపోయిన సభ్యురాలు యొక్క డ్వాక్రా రుణాలని రద్దు చేయాలి అన్నారు. లోన్ ప్రాసెసింగ్ కింద బ్యాంకులు డబ్బులు మినహాయించుకునే పద్ధతిని ఉపసం హరించుకోవాలని తెలిపారు. 20 లక్షల లోన్ పొందిన లబ్ధిదారుల నుండి బ్యాంకులు రెండు లక్షల లోన్ పొందిన లబ్ధిదారుల నుండి బ్యాంకులు రెండు లక్షల జమ చేసుకునే పద్ధతి ప్రభుత్వం రద్దు చేయాలి అన్నారు. శ్రీనిధి బ్యాంకులను మండలాల పరిధిలో ఏర్పాటు చేయాలని, డ్వాక్రా మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని, ఐకేపీ సిబ్బందికిచ్చే వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలని, డ్రాక్రా మహిళల చుట్టూ జరుగుతున్న కమిషన్ల పద్ధతిని అరికట్టాలని నిబంధనలకు విరుద్ధంగా డ్వాక్రా మహిళల వద్ద అదనంగా వివోఏలపై అధికారులు కమీషన్లు తీసుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదు అని, ఈ పద్ధతిని ఉన్నతాధికారులు గుర్తించి డ్వాక్రా మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకుని ఈ పద్ధతికి చెక్కు పెట్టాలని అన్నారు. వివిఏల వేతనం నెలకు రూ.10వేలు ఇవ్వాలని అన్నారు. లేనియెడల డ్వాక్రా మహిళలని ఐక్యం చేసి ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకులు సిమిడి సుజాత, నాగమణి, తన్నీరు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భద్రాచలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని చెక్కును అందజేశారు కృష్ణవేణి అనే మహిళకు అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్కి అప్లై చేయగా రూ.60వేలు చెక్కు రాగా, అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అందజేశారు. కృష్ణవేణి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, ఎండి.నవాబ్, నర్రా రాము, రాజశేఖర్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# పారను చేతపట్టి... పిచ్చి చెట్లను తొలగించి

## - పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత - శ్రమదాన కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్



లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:

జిల్లాలో ఈనెల 17 నుంచి చేపట్టిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో బాగంగా జిల్లా యువజన క్రీడలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ... రామచంద్ర కాలేజీ ఆవరణలో క్రీడాకారులకు కావాల్సిన విశాలమైన స్థలం ఉందని, కలెక్టర్ నిధుల నుంచి రన్నింగ్ ట్రాక్, హాకీ కోర్టు, వాలీబాల్ కోర్టు, స్విమ్మింగ్ పూల్, అన్ని రకాల క్రీడలకు సంబంధించిన సదుపాయాలు సమకూర్చుతామని అన్నారు. కళాశాలలో పూర్వం చదువుకున్న విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు అందరూ సమిష్టిగా పనిచేసి కళాశాల మైదానాన్ని క్రీడాకారులకు మరింత సౌకర్యవంతంగా తయారు చేద్దామన్నారు. కళాశాల మైదానంలో పెరిగిన పిచ్చి చెట్లు, గడినడ పొదలు, పంచాయతీ సిబ్బందితో పాటు కళాశాల విద్యార్థులు కలిసి తొలగించాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలో మహిళలు తడి, పొడి చెతనత వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని దానివల్ల ప్రభుత్వానికి సహాయపడిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, విద్యాశాఖ నుంచి సైదులు, కాలేజీ ప్రిన్సిపాల్ వనజ పాల్గొన్నారు.







# తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛతా హే సేవా కార్యక్రమం

తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

స్వచ్ఛతా హే సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి పర్యవేక్షణలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, హెచ్ఎం పారుపల్లి ప్రసూన సమక్షంలో ఖో ఖో, రన్నింగ్, సైకిల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్వచ్ఛతా హే సేవా కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని విజయవంతం చేయడంతో పాటు పిల్లలకు క్రీడల యొక్క విశిష్ఠతను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈఓ కృష్ణారావు, ఏపిఓ కోటయ్య, ఈసి షేక్ నజీర్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉంగరాల వెంకటేశ్వర్లు, దగ్గుల కమలాకర్‌రెరడ్డి తదితరులు పాల్గొన్నారు.





## స్త్రీనిధి రుణాలు మంజూరు... రికవరీలో లక్ష్యాన్ని చేరుకుంటాం

చంద్రుగొండ, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:



స్త్రీనిధి రుణాలు మంజూరు రికవరీలో లక్ష్యాన్ని చేరుకుంటామని, ఆ మేరకు మండల, గ్రామస్థాయిలో సిబ్బంది కృషి చేస్తున్నారని స్త్రీనిధి రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ... జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా సంఘాలకు రూ.94 కోట్లు స్త్రీనిధి రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 1630సంఘాలకు రూ.15 కోట్లు మంజూరు చేశామని, 50 వాతం రుణాలు చెల్లింపులు జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం సంతోష్ పాల్గొన్నారు.

## లాల్యతండా సీపీఎం కార్యదర్శిగా లావుడ్యా వీరన్న

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం లాల్యతండాలో సీపీఎం 7వ,శాఖ మహాసభ లావుడ్యా రవి అధ్యక్షతన జరిగింది.నూతన శాఖ కార్యదర్శిగా లావుడ్యా వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివవాస్, లావుడ్యా రామ, సక్రు, రామ్‌సింగ్, గిరి, నవీన్, సాయి, రమేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు జోక్యంతో నిలిచిన డ్రైనేజీ నిర్మాణ పనులు



చంద్రుగొండ, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:

చంద్రుగొండలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు హైకోర్టు జోక్యంతో శనివారం నిలిచిపోయాయి. చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి బెండాలపాడు వైపు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా 1800 మీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో రూ.2.12 కోట్లు మంజూరయ్యాయి. ఆ సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదు. ఇటీవల పనులు ప్రారంబించేందుకు ఆర్అండ్‌బీ అధికారులు కొలతలు తీసుకున్న సమయంలో ఇళ్లు, ప్రహరీగోడలు తదితర వాటిని కోల్పోతున్న వారు తీవ్రంగా అడ్డుకున్నారు. అయినా అధికారులు నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో ఇళ్ల యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం రాత్రి పనులు నిలుపుదల ఉత్తర్వులు పొందారు. కోర్టు ఆదేశాలతో తాత్కాలికంగా పనులు నిలిపివేశామని ఏఈ లక్నా నాయక్ తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల సంతాపం

కామేపల్లి,: పోలీస్ స్టేషన్‌లో గతంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న లోకేష్ గుండెపోటుకు గురై శనివారం మృతి చెందారు.అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ వారిభౌతికఖాయానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దొంగల సునీల్, ప్రవీణ్, లోకేష్, నికేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గోవిందు రోషమ్మకు తుమ్మల యుగంధర్ నివాళులు



తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం అన్నారుగూడెంలో మృతిచెందిన సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను మాతృమూర్తి గోవిందు రోషమ్మ చిత్రపటానికి మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ నివాళులర్పించారు. అన్నారుగూడెం వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీపురంలో కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్, మారెళ్ళ లక్ష్మణరావు, అనుమోలు బుద్ధిసాగర్, కొమ్మినేని ప్రభాకరరావు, వేమిశెట్టి నాగన్న, కొమ్మినేని వెంకటేశ్వర్లు, తాళ్ళ జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, మారెళ్ళ మల్లిఖార్జున్, రాయల నర్సింహారావు,అమర్లపూడి చింటు, దీవెల వెంకటేశ్వరరావు, సరికొండ అప్పలరాజు, రాయల రాము, కోడూరి రాము తదితరులున్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం - నీలాద్రి ఆలయ చైర్మన్ చీకటి నరసింహారావు




తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న నీలాద్రి ఆలయం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు శ్రీ నీలాద్రీశ్వర ఆలయ స్వామి చైర్మన్ చీకటి నరసింహారావు వెల్లడించారు. శనివారం పెనుబల్లిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నీలాద్రి ఆలయ డైరెక్టర్లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కళ్యాణ మండపాలు, దేవుని దర్శనం కోసం ప్రత్యేక కౌంటర్లు, భక్తుల సౌకర్యాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు ప్రత్యేక మ్యాప్ తయారుచేసి డైరెక్టర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా డైరెక్టర్లతో పాటు ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు రామ్ లక్ష్మణ్, నరేంద్ర, జగదీష్, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, చింతల శ్రీను, శ్రీరంగ నిలయం రవి, కుంజా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్సైని అభినందించిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్‌ను ఉత్తమ విధి నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అత్యుత్తమ పురస్కారాలు, పదవులు ఎన్నో అదిరోహించాలని ఎస్పీ ఆకాంక్షించారు.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::




ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలం నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆద్వర్యంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఇంచార్జ్ ప్రిన్సిపల్ డీ.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ .. త్రిప ఒక్కరూ పచ్చదనాన్ని పరిశుభ్రతను పాటిస్తే భారతదేశం స్వచ్ఛభారత్‌గా తయారవుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బీ.శ్రీనివాసరావు, హెచ్.సోమేష్, జీ.బాలకృష్ణ, అధ్యాపకేతర సిబ్బంది, జీ.వెంకటనారాయణ, బీ.ముత్యం, లింగం శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఈ.ఆనంద్‌బాబు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐద్వా జిల్లా కమిటీలో ఏడుగురు భద్రాచలం వాసులకు స్థానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా మూడవ మహాసభలు విజయవంతంగా ముగిసాయని జిల్లా అధ్యక్షురాలు డీ.సీతాలక్ష్మి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడారు. అనేక పోరాటాలకు కేంద్రమైన భద్రాచలం పట్టణానికి 5వ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీలో మరోసారి సముచిత స్థానం దక్కిందని, జిల్లా ఉపాధ్యక్షురాలిగా నాదెండ్ల లీలావతి, సహాయ కార్యదర్శిగా సున్నం గంగాతో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా మచ్చ రమాదేవి, ఏ.జే.గౌతమి, జీవనజ్యోతి, ఎర్రంశెట్టిపూర్ణిమలకు కమిటీలో స్థానం దక్కిందన్నారు. మహిళా ఉద్యమంలో అగ్రభాగాన ఉండే భద్రాచలం పట్టణానికి సముచిత స్థానం దక్కడంతో వామపక్ష అభిమానులు తదితరులు నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

## ఘనంగా గురుజాడ అప్పారావు జయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాత వార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు గురుజాడ అప్పారావు 162వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ హవీలా మాట్లాడుతూ .. సంఘసంస్కరణోద్యమ, మహిళా అభ్యుదయం కోసం గురుజాడ ఎంతో కృషి చేశారని కొనియాడారు. తెలుగు శాఖ ఇంచార్జ డా.రాంబాబు, హిస్టరీ అధ్యాపకులు డా.కిరణ్‌కుమార్, తెలుగు అధ్యాపకులు జాయ్‌కిరణ్ వీరన్న, వరాలబాబు, లక్ష్మీదేవి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించి క్విజ్ పోటీల్లో గెలిచిన వారికి బిరు సుధాకర్ బహుమతులను అందజేశారు.

## లడ్డూ వివాదం తిరుమల పవిత్రతకు తీవ్ర భంగకరం

-బూసిరెడ్డి శంకర్‌రెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తిరుమల లడ్డూలో జంతు నూనెలు కలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించడం అత్యంత దురదృష్టకరమని, తిరుమల పవిత్రతకు భంగకరమని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. రాజకీయాలలో ఎత్తులు పైఎత్తులు చిత్తులు చేసుకోవడం సహజమేనని, తప్పుచేసిన వారికి కఠినంగా శిక్షించాల్సిందేనని, పరమ పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూని వివాదగ్రస్తం చేసి మరీ ఇంత దారుణంగా తిరుమల ప్రతిష్టతను మంట కలపడం అత్యంత బాధాకరమని డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మండిపడ్డారు. ఇటువంటి నిందారోపణల వల్ల భవిష్యత్తులో తిరుపతి తిరుమల శ్రీవారి ప్రసాదం సేవించాలంటేనే భయపడే పరిస్థితులు వస్తున్నాయని, దీనిపై రాజకీయాలకు అతీతంగా సుప్రీంకోర్టు ప్రస్తుత జడ్జీ చేత లేదా సీబీఐ క్రైమ్ బ్రాంచ్ ఆఫ్ ఇండియా వారితో తక్షణమే విచారణ జరిపించాల్సిందిగా, అక్రమాలకు పాల్పడిన అధికారులపైన, రాజకీయ నాయకులపై, నేతిని సరఫరా చేసిన కంపెనీలపై భవిష్యత్తులో ఇటువంటి దుశ్చర్యలకు ఏ ఒక్కరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాను పినపాక నియోజక వర్గం శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వ ర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందే విధంగా చూస్తానని తెలిపారు. ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్ పథకం ఇంకా ఎవరికైనా వర్తించకపోతే మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మఇల్లు ఇందిస్తామని ఖాళీ స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసి ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన చంచలపు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామరించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. చంచలపు వెంకటరమణ తన తండ్రికి సంబంధించి సీఎం సహాయ నిధి బిల్లు అందలేదని ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. పూర్తి బిల్లులు తీసుకుని రావాలని వాటిని అందేవిదంగా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## సారపాక మేజర్ గ్రామపంచాయతీకి వెంటనే ఎన్నికలు జరిపించాలి

సారపాక, ప్రభాతవార్త :



సారపాక మేజర్ గ్రామపంచాయతీకి వెంటనే ఎన్నికలు జరిపించాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ .. 2018 నుంచి సారపాక గ్రామపంచాయతీ ఎన్నికలు లేకపోవడంతో పరిపాలన కుంటు పడుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలతోపాటు సారపాక పంచాయతీ కూడా ఎన్నికలు నిర్వహిచాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం సారపాకను మేజర్ గ్రామపంచాయతీ లేదా, మున్సిపాలిటీగా మారుస్తామని ప్రజలను తప్పుదో పట్టించి, ఎటు కాకుండా చేసిందని, అప్పటి నుంచి పాలకవర్గం లేక క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లలేకపోతున్నారని, తద్వారా పరిపాలన కుటుంపడిందన్నారు. సరైన అభివృద్ధికి నోచుకోవడం లేదని వాపోయారు. కావున వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళి సారపాక గ్రామపంచాయతీ ఎన్నికలు జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు పేరాట శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యుడు భీమా, ముక్కు జనార్ధన్‌రెడ్డి, బోడెపూడి రాజశేఖర్, మిత్రపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొమ్మూరు కాలనీలో పలు సమస్యలపై పాయంకు వినతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



నాగినేని ప్రోలు పంచాయతీ పరిధిలోని గొమ్మూరుకాలనీలోని పలు సమస్యలపై స్థానికులు శనివారం పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. కాలనీలోని పాఠశాల నుంచి ఇళ్లపై నుంచి 11 కేవీ లైన్ విద్యుత్ పోతుండడం ప్రమాదకరంగా ఉందని, ఎప్పుడు ఏ సమయంలో ప్రమాదం జరుగుతుందో అనే ఆందోళన చెందుతున్నామని ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఇబ్బందిగా ఉందని తెలిపారు. గ్రామస్తులు ముత్యాలమ్మ గుడి పునర్మిర్మాణం చేపడుతున్న క్రమంలో గుడి ముందు సీసీ రోడ్డు వేయించాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించారు. విద్యుత్ శాఖ డీఈకు చరవాణిలో సమస్యలను వివరించారు. తొందరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సీసీ డ్రైన్ నిర్మాణం కోసం మండల పంచాయతీరాజ్ ఏఈ చేత అంచనా వేయించి డ్రైనేజీ నిర్మాణం తొందరలోనే చేపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పేద మహిళ అయిన బేగంకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నిమ్మల నరసింహారావు, నిమ్మల హరీష్‌యాదవ్, మద్ది బోయిన రమేష్‌యాదవ్, కందుల రాముయాదవ్, పూజారి సర్వేశ్వరరావు, మద్దిపైన వెంకన్నయాదవ్, నిమ్మల వెంకటేశ్వర్లు యాదవ్, మద్దిబోయిన కార్తీక్, గోపాల్, శంకర్, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

## మోతెగడ్డ శివాలయానికి పొంచి ఉన్న ముప్పు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె గడ్డ వీరన్న ఆలయానికి ప్రమాదం పొంచి ఉంది. శివరాత్రి పండుగ రోజున మోతుగడ్డ వీరన్న (శివాలయం) స్వామివారిని వేలసంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఇటీవల వచ్చిన గోదావరి భారీ వరదలతో ఆలయం చుట్టూ ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో ఆలయం కృంగిపోవడానికి సిద్దంగా ఉంది. దశాబ్దాల చరిత్ర కలిగిన మోతెగడ్డ వీరన్న ఆలయానికి ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు స్పందించి మరమ్మత్తులు జరిపించాలని భక్తులు కోరుకుంటున్నారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని భక్తులు నగర్ గ్రామంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల సోడా వెంకటేశ్వర్లు అనే గిరిజనుడి ఇల్లు మొత్తం అగ్నికి ఆహుతి అయింది. కరెంటు షార్ట్ సర్క్యూటివ్ వల్ల ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లు మొత్తం మంటలు వ్యాపించడంతో కట్టుబట్టలతో వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు బయల ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంట్లోనే బీరువా, టీవీ ఇతర సామాన్లు అన్ని కూడా అగ్నికి ఆహుతి అయిపోయయని, కట్టుబట్టలతో మిగిలమని కన్నీటి మున్నీరవుతున్నారు. దాతలు, ప్రభుత్వం ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు.

## నిరుద్యోగులను అన్యాయం చేస్తున్న యాజమాన్యం



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థ మార్చి నెలలో ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ కోసం ట్రైనీ మైనింగ్, సివిల్ ఎలక్ట్రికల్ తదితర ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌ల నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. చాలా మంది నిరుద్యోగులు కష్టపడి వేల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్‌లు తీసుకొని జూలైలో సింగరేని యాజమాన్యం, ఒక ప్రైవేట్ సంస్థ ఉమ్మడిగా నిర్వహించిన పరీక్షలు విజయవంతంగా అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు రాయడం జరిగింది. ఇటీవల యాజమాన్యం కీ విడుదల చేసి అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలని వారి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండాఫైనల్ కీ ని కూడా విడుదల చేసి మెరిట్ లిస్టును తయారు చేయడం, రిలీజ్ చేయడం చాలా దారుణమని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అన్నారు. యాజమాన్యం ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని, అభ్యర్థుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని వారి ఆమోదం మేరకు మెరిట్ లిస్టు తయారు చేసి ఉంటే బాగుండేదని అన్నారు. తప్పుల తడకగా ఉన్న మెరిట్ లిస్టును, కీని విడుదల చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

## నవరాత్రి ఉత్సవాల్లో యువత పాత్ర అభినందనీయం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో యువత పాత్ర అభినందనీయమని, పూర్వం నుంచి వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించి భవిష్యత్ తరాలకు మన సంప్రదాయాలను అందించేందుకు తమవంతు కృషి చేశారని జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా పట్టణంలోని 19, 25 వార్డులతో పాటు పలు బస్తీల్లో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంటుందని, యువకులు నాగరికత పోకడలు దూరంగా ఉంటూ బవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉంటూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడంతో పాటు ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, రామారావు, శివరాత్రి సతీష్, అంగడి శివ, రాకేష్, కమల రాకే, కౌన్సిలర్ సాహేరా బేగం, యూసుఫ్‌లు పాల్గొన్నారు.

## లాభాల్లో ఉద్యోగులకు 33 శాతం బోనస్



*రుద్రంపూర్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీ గనిపై శనివారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన జేవీఆర్‌వోసీ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ మాట్లాడుతూ... ప్రభుత్వం, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ల సహాయ సహకారంతో ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాల్లో వాటా 33 శాతం ప్రకటించడం హర్షణీయమని అన్నారు. అదే విధంగా సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా రూ.5 వేలు బోనస్ ఇచ్చేందుకు అంగీకరించారని అన్నారు. ఈ సమావేశంలో ఆల్బర్ట్, బట్టి విక్రమార్క, క్రాంతికుమార్, చెన్నకేశవరావు, నాగప్రకాష్, బాలాజీ, నాగేశ్వరరావు, సీతారామరాజు, మురళి, రత్నాకర్, వెంకట్‌రెడ్డి, కోటి, ఐవీ రెడ్డి, సురేష్, బాలకృష్ణ, రాంచందర్, ప్రసన్న, లింగమూర్తి, దావూద్, పొట్టి కిరణ్, రఘువీర్‌లు పాల్గొన్నారు.

## - సేవా పక్వాడంలో అందరూ భాగస్వాములు కావాలి
## - బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు



*కొత్తగూడెం, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
ఈ నెల 17 న ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే సేవా పక్వాడ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని, ప్రతీ కార్యకర్త భాగస్వాములు కావాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాలు, అనేక సేవా కారర్యక్రమాలు నిర్వహించారని, సెప్టెంబర్ 25న పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పుట్టినరోజు సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టనున్నామన్నారు. ప్రతీ మండలం, గ్రామాల్లోకి వెళ్లి విస్తృతంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపడుతున్నామని, యువతని పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే ప్రారంభమైన మెంబర్షిప్ కారర్యక్రమంలో ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా మంది రైతులు, ప్రరజలు ఇబ్బందులకు గురయ్యారని, పంటలు కూడా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం వారిని వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు, బుడగం రవి, క్రాంతి, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా ప్రతీ కాంట్రాక్టు కార్మికుడికి రూ.5 వేలు ఇవ్వాలి



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
కాంట్రాక్టు కార్మికుల సుధీర్ఘ పోరాట ఫలితమే లాభాల వాటా ప్రకటన అని, సింగరేని లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమతో పోల్చితే రూ.5 వేలు చాలా తక్కువ అని, అయినా కానీ షరతులు లేకుండా అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కారిర్మకులకు రూ.5 వేలు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, మధులు మాట్లాడుతూ... సింగరేణి సాధించిన లాభాలతో, ఉత్పతి, ఇతర పనులలో కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న పనితో, పర్మినెంట్ కార్మికులకు ప్రకటించిన దానితో పోల్చుకున్నప్పుడు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ రూ.5 వేలు చాలా తక్కువ అని అన్నారు. కనీసం రూ.25 వేలు బోనస్ చట్టం ప్రకారం 20 శాతం అయినా ప్రకటించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. లాభాల వాటాను తమకు ప్రకటించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎండీ బలరాం, ఇతర అధికారులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్

*రుద్రంపూర్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*



సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొనడం జరిగింది. స్థానికంగా ఉన్న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో 19, 20 తేదీల్లో ఈ పోటీలు నిర్వహించారు. ఇందులో కొత్తగూడెం కార్పోరేట్ ఏరియా సెక్యూరిటీ మొదటి స్థానంలో నిలువగా, ఏరియా రుద్రంపూర్ సాయిరాం సెక్యూరిటీ రెండవ భాగంలో విజయం సాధించారు. ఈ టోర్నమెంట్‌లో సత్తుపల్లి, మణుగూరు, ఇల్లెందు, కోయగూడెం, కార్పోరేట్, ఏరియాలకు చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టీములు పాల్గొన్నాయి. క్రీడాకారులను సెక్యూరిటీ ఆఫీసర్ ప్రత్యేకంగా అభినందించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## నిర్మాణ రంగ కార్మికులకు పక్కా గృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి



*చుంచుపల్లి, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
నిర్మాణ రంగంలో వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మికులకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ, తాపీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం, చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నినాదాలు చేసిన అనంతరం తహసీల్దార్లకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లడుతూ.... రోజువారి కూలీపై బతుకు సాగిస్తున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, పెద్ద భవనాలు నిర్మిస్తున్న కార్మికులకు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది కార్మికులకు రేషన్ కార్డులు లేకపోవడంతో సంక్షేమ పథకాలు అందడం లేదని, వెంటనే వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటి రాజయ్య, రావూరి వెంకటరావు, దాసారపు శివ, బియ్యాని లక్ష్మీనారాయణ చెక్క కోటేశ్వరరావు, గుంటి మల్లేష్, ఆర్ల మల్లేష్, కొరదాల వెంకటరావు, గయా ప్రసాద్, పఠాన్ సుభాన్ పాల్గొన్నారు.

## జిల్లాలో ముమ్మరంగా మహిళా కాంగ్రెస్ సభ్యత్వం



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
కాంగ్రెస్‌లోనే మహిళలకు గౌరవం, మహిళా సాధికారత మహిళా చైతన్యం, ఆర్థిక ప్రోత్సాహకాలు రాజకీయాలలో ఉన్నత పదవులు ఇచ్చి మహిళలను గౌరవిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. శనివారం వార్డుల వారీ గా జరిగిన మహిళా కాంగ్రెస్ కార్యక్రమంలో మాట్లాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40 ఏళ్ల క్రితం మమిళా కాంగ్రెస్‌ని ప్రారంభించడం జరిగిందని, మహిళా సాధికారత కోసం మహిళా భద్రత కోసం, మహిళా ఉన్నతి కోసమే కాకుండా ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తుందని మహిళా కాంగ్రెస్ అని అన్నారు. ఈ నెల 15న ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సభ్యత్వాలను చేపడుతున్నట్లు చెప్పారు. రూ.100 సభ్యత్వం చెల్లించి ఆన్‌లైన్ చేయించుకుంటున్నారని, 33 జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్, విలేజ్ కమిటీలు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్సై రాణా ప్రతాప్

*జూలూరుపాడు, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఏర్పాటు చేసిన ప్రశంసా పత్రాన్ని శనివారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చేతుల మీదుగా ఎస్సై రాణా ప్రతాప్ అందుకున్నారు. డ్రగ్స నిర్మూలన గురించి మండలంలో చేసిన కార్యక్రమాలను గురించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సైని పలువురు అభినందించారు.

## దాతలకు సన్మానం



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 21 - (ప్రభాతవార్త):**
మండలంలోని మైలారం గ్రామంలో ఉన్న మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి వివిధ స్వచ్ఛంద సంస్థలు, దాతల దృష్టికి తీసుకెళ్లి పిల్లలకు బ్యాగులు, ప్లేట్లు అందించడంలో కృషి చేసిన గ్రామస్తులను సన్మానించారు. గ్రామానికి చెందిన జలీల్ పాషా, బొబ్బెల రమేష్‌లను కాంప్లెక్స్ హెచ్ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూప్లానాయక్, పాఠవాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన మహాపాదయాత్ర




**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 21 - (ప్రభాతవార్త):**
దేశ సంక్షేమం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని భద్రాచలం నుంచి తిరుపతి వరకు 20 రోజుల మహా పాదయాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కాట్రగడనడ మురళీకృష్ణ, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రామకృష్ణలు కలిసి వారికి ఆహ్వానం పలికారు. మాజీ జెడ్పీచైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాదయాత్ర దిగ్విజయంగా తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పూర్తి చేయాలని కోరారు.

## ఐటీసీ ఎంఎస్‌కే యూత్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫారెస్టు ప్లాంటేషన్



**చంద్రుగొండ, సెప్టెంబర్ 21 - (ప్రభాతవార్త):**
ఫుడ్ ఫారెస్టు ప్లాంటేషన్ ద్వారా రైతులకు అధిక లాభాలతో పాటు పెట్టుబడి సాయం కూడా గణనీయంగా తగ్గుతుందని కేవీకే శాస్త్రవేత్తలు శివ, శ్రీనివాస్, సంస్థ మేనేజర్ నాగేంద్రలు అన్నారు. శనివారం మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో రైతు వ్యవసాయ క్షేత్రంలో ఐటీసీ ఎంఎస్‌కే యూత్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫుడ్



ఫారెస్టు వ్యవసాయ కార్యక్రమం మొదలు పెట్టి మొక్కలు నాటారు. వ్యవసాయ క్షేత్రంలో ఒక కొత్త కార్యక్రమమైన పైలెట్ ఫుడ్ ఫారెస్టు రైతుల పొలాల్లో అరణ్యాన్ని తలపించేలా ఆహార పంటలను సమగ్ర పరిచే విధానం చేయడం జరుగుతుందన్నారు. ఇందులో పండ్ల మొక్కలు, నిమ్మ, పనస, మానవ ఆరోగ్యానికి ఉపయోగపడే కుంకుడు, మునగ పంటు చుట్టూ వెదురు, వెట్టి వేరు, అల్లం, వెల్లుల్లి, కంద మొదలైన రకాలతో ప్లాంట్‌ని అభివృద్ధి చేయదలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, లాలయ్య, నరేష్, సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ ఫలాలు

**ములకలపల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**
నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో జరుగుతున్న ఎల్‌పిజి గ్యాస్ సబ్సిడీ బాండు పంపిణీని ఆయన పరిశీలించారు. తొలివిడతలో 465 బాండ్లు పంపిణీ జరుగుతుందని సాంకేతిక లోపం వలన కొంతమందికి బాండ్లు మంజూరి కాలేదని బాండు రాని వారు ఎంపిడిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేయని వారు 2వ విడత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, సూపర్‌వైజర్ మరీదు రామ్ సురేష్‌లు ఉన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన మెచ్చా

**ములకలపల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**



మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం మండలంలో పర్యటించారు. ఇటీవల మండలం లోని పూసుగూడెం ప్రాంతంలో విద్యార్థులతో వెళ్తున్న ఆటోను కారు ఢీ కొనగా జరిగిన ప్రమాదంలో ప్రమాద బాధిత కుటుంబ సభ్యులను మెచ్చా పరామర్శించారు. లైన్‌మెన్ రచ్చ ఉపేందర్ చిన్న కుమారుడు ఈ ప్రమాదంలో మృతి చెందగా వారి పెద్ద కుమారుడుకి గాయాలై ఇంట్లో ఉండగా వారి ఇంటికి వెళ్ళిన మెచ్చా కుటుంబాన్ని ఓదార్చి పెద్ద కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. పాతూరు గ్రామంలో శివకుమార్ ఇంటికి వెళ్ళారు. భగత్‌సింగ్ నగర్‌లో బొప్పిడి సురేష్ దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొరంపూడి అప్పారావు, శనగపాటి సీతారాములు, సుందర్, సున్నం సుశీల, పుష్పాల చందర్‌రావు, హనుమంతు, సాయి, బొంతు నందు, శేషు, రవి, స్వరాజ్, సుధకార్, దుర్గరావు, నవీన్, సైదులు, బన్నీ, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ క్రీడలకు ఎంపికైన జగన్నాధపురం విద్యార్థులు

**ములకలపల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**



మండలంలోని ఎన్ జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్ క్రీడా పోటీలకు ఎంపిక కాబడ్డారు. మండల స్థాయిలో మూడు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు బాలికల కబడ్డీ, ఖోఖో సీనియర్స్ మరియు జూనియర్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చినారు. ఈ పోటీల్లో విద్యార్థులు లక్ష్మీప్రసన్న, దీక్షిత, సాయికీర్తన, అలేఖ్య, అక్షియ, స్వరూప, నవ్యలు జోనల్ క్రీడలకు ఎంపికయ్యారు. బాలురలో వీలీబాల్, ఖోఖోలో దాసు, చందు, నవదీప్ చరణ్‌లు ప్రతిభ కనబర్చి జోనల్ క్రీడలక ఎంపిక కాగా వీరు బూర్గంపాడులో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. పాఠశాల నుండి ఉత్తమ ప్రతిభ కనబర్చి జోనల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, పిఇటి టీచర్ ఎం పద్మలను హెచ్ ఎం పి వెంకటరత్నమ్మ అభినందించారు. జోనల్ పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషఖ విలువలు ఉన్న ఆహారం గురించి ప్రదర్శన



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 21 - (ప్రభాతవార్త):**
పాల్వంచ ప్రాజెక్టు స్థాయిలో మీటింగ్ నిర్వహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషఖ విలువలు ఉన్న ఆహారం గురించి ప్రదర్శన నిర్వహించి పోషణ మేళా కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు స్థాయిలో గ్రూప్ యాక్టివిటీస్ న్యూ కరికులం గురించి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎలా నిర్వహించాలో టీచర్లకు సీడీపీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు రాంబాబు, అనురాధ, ప్రాజెక్టు సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ టీం, ఐసీపీఎస్ టీం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## పొట్టిశ్రీరాములు పేరు తొలగించాలనే నిర్ణయం సరైందికాదు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 21 - (ప్రభాతవార్త):**



తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలనే నిర్ణయం సరైంది కాదని, ఈ నిర్ణయం పట్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్ అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అసువులు బాసిన పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడారని, స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొని మహాత్మాగాంధీ ప్రశంసలు అందుకున్నారని, అటువంటి వ్యక్తినత ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వారు కాదని అన్నారు.

## జీఎం(పర్సనల్)ఈఈ అండ్ సీఎస్ఆర్‌గా బెర్నడెట్ నికోలస్



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్21 - (ప్రభాతవార్త):**
సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్) ఈఈ అండ్ సీఎస్ఆర్‌గా బెర్నడెట్ నికోలస్ బాధ్యతలను స్వీకరించారు. సంస్థ ఎడ్యుకేషన్ జీఎంగా బాధ్యతలను నిర్వహిస్తున్న ఆమెను జీఎం (పర్సనల్) ఈఈ అండ్ సీఎస్ఆర్‌గా నియమించడంతో ప్రధాన కార్యాలయంలో శనివారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా సీఎంఓఏఐ ప్రతినిధులు, పలు విభాగాల అధికారులు ఆమెను ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలను తెలిపారు.

### ఆశ్రమ ప్రాథమిక పాఠశాలల నిధులు మంజూరు చేయాలి

**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**
ఆశ్రమ ప్రాథమిక పాఠశాలల నిధులను తక్షణమే విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు శనివారం విలేర్ల సమావేశంలోవారు మాట్లాడుతూ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలకు 2018 సం॥ నుండి నేటి వరకు 6 సం॥ కావస్తున్న పాఠశాలలకు ఎటువంటి నిధులు మంజూరు చేయడంలేదని పాఠశాలలో చదువుతున్న డే స్కాలర్ విద్యార్థులకు ఉచిత దుస్తులు నోట్‌పుస్తకాలు కనీసం సౌకర్యాలు అందజేయడంలేదని వారన్నారు. పాఠశాలలో పనిచేస్తున్నా ఉపాధ్యాయులకు స్టేషనరి వస్తువులు తీసుకొనుటకు మానసిక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఐటీడీఏ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి పాఠశాలలకు రావాల్సిన నిధులను మంజూరు చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య, రామకృష్ణ,కుమార్ రాజ,రమేష్.రవి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ ఎస్సైకి ప్రశంసా పత్రం

**చంద్రుగొండ, సెప్టెంబర్ 21 - (ప్రభాతవార్త):**
మాదక ద్రవ్యాల నిర్మూలనపై చేపట్టిన అవగాహన సదస్సులకు చంద్రుగొండ ఎస్సై స్వప్నకు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందారు. మాదక ద్రవ్యాల నిర్మూలన రాష్ట్ర డైరెక్టర్ సందీప్ శాండిల్య పంపిన ప్రశంసా పత్రాన్ని ఎస్పీ రోహిత్‌రాజు అందజేశారు. మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు ఎస్సై అవగాహన కల్పించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్ కోటేశ్వరరావుకు విధి నిర్వహణలో పనితీరుకు మెచ్చి ఎస్పీ రోహిత్‌రాజు ప్రశంసాపత్రం అందజేశారు.

# క్రీడా స్ఫూర్తి భవిష్యత్‌కు నాంది కావాలి

**- మండల క్రీడల ఛాంపియన్‌గా శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్**

**- ముగిసిన మండల స్థాయి క్రీడలు**





*మధిర సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :*

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఇదే స్ఫూర్తిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య, ఎంఈవో వై. ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీలలో మండల పరిధిలోని 18 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన పోటీలలో తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఓవరాల్ ఛాంపియన్ గా శ్రీనిధి కాన్సెప్ట్‌స్కూల్ ఎంపికైంది. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టౌన్ ఎస్ఐ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని ఓటమిని పొందిన జట్లు మరింత మెరుగైన నైపుణ్యాన్ని పెంపొందించుకొని విజయాన్ని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థులు మరింత మెరుగైన ప్రదర్శనను ఇచ్చి జోనల్ జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని అన్నారు. క్రీడల కన్వీనర్ ఎంఈవో వై.ప్రభాకర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు పండగ వాతావరణం లో క్రీడా స్ఫూర్తితో పోటీలన నిర్వహించడం ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షంచారు. క్రీడలను నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.చిన్ని తదితరులు క్రీడల నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించి విజయవంతంగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రైవేట్ పాఠవాలల హెచ్‌ఎంలు యాజమాన్య ప్రతినిధులు, పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి మాధవరపు నాగేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ మార్గదర్శకాల్లో మార్పు చేయాలి

**- జి.ఓ.25ను వెనక్కి తీసుకోవాలి**

**- పిఆర్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి**



*మధిర సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో పాఠశాల విద్యా సంచాలకులు ఈ నెల 20న జిల్లా కలెక్టర్‌లకు విడుదల చేసిన ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాలు ప్రాథమిక విద్య తూట్లు పొడిచేలా ఉన్నాయని, తక్షణమే మార్గదర్శకాల్లో మార్పు చేయాలని పిఆర్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి డిమాండ్ చేశారు. జి.ఓ.25 ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 90 మందికి ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులకు 7 ఉపాధ్యాయ పోస్టులు ఉండేలా ఉపాధ్యాయు సర్దుబాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకోవడం శోచనీయమని అన్నారు. వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పేరుతో ఉపాధ్యాయుఉలను ఆందోళనకు గురి చేయవద్దని ఖాళీ పోస్టుల్లో వెంటనే డిఎస్‌సి నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడన్నా విద్యార్థులు సంఖ్య తక్కువ ఉండి ఉపాధ్యాయులు సంఖ్య మరీ ఎక్కువ ఉంటే సర్దుబాటు చేయడాన్ని పిఆర్‌టియు వ్యతిరేకించడం లేదని అదే క్రమంలో విద్యార్థులకు నాయ్యం జరిగేలా, నాణ్యమైన విద్య అందేలా విద్యాశాఖ చర్యలు ఉండాలని పేర్కొన్నారు. ఈ సమవేశంలో మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్. సత్యనారాయణరెడ్డి, పి. సుధాకర్ నాయకులు సిహెచ్.వి.రవికుమార్, యల్.అప్పారావు, యమ్‌డి.జమీర్, పిల్లి నరసింహారావు, కె.శాంతబాబు, తెల్లమేకల శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాస్, పిడిపి జ్యోతి, టి. అనసూయ తదితరులు ఉన్నారు.

## సింగరేణి మేనేజ్‌మెంట్‌మైనింగ్ ఉద్యోగాల్లో మాయాజాలం



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*

సింగరరేణిలో పరీక్షలు నిర్వహించిన ప్రతీసారి తప్పులు జరిగాయని ఆరోపణలు రావడం సర్వసాధ్యమైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో జరిగిన తప్పిదాలపై పరీక్ష రాసిన అభ్యర్థులతో కలిసి హెడ్డాఫీస్ ఎదుట నిరసన తెలిపారు. మహిళలకు రిజర్వేషన్లతో యువకులకు చేజారిన ఉద్యోగ అవకాశాలు లని, తప్పులతడకగా ప్రశ్నాపత్రాల కీ మహిళా రిజర్వేషన్లు, కీ లోని తప్పుల వల్ల మేనేజ్‌మెంట్ ట్రైనీ పరీక్ష రాసిన మైనింగ్ నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏడు సంవత్సరాల తర్వాత మేనేజ్‌మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగాల భర్తీకి విడుదల చేసిన నోటిఫికేషన్ వల్ల నిరుద్యోగులకు నష్టమే తప్ప లాభమే లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. వంశీ, సంతోష్, జశ్వంత్ రెడ్డి, రాజు, మహేష్ పాల్గొన్నారు.

## మహిళా ఎస్సైని అభినందించిన జిల్లా ఎస్పీ



*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు అనేక చర్యలు చేపట్టారు. సమాజ శ్రేయస్సు లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈ నేపద్యంలో వన్‌టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిసునఉతన్న విజయ సేవలను గుర్తించి ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్‌ల చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం



*బోనకల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మధిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోనకల్-1 సెక్టార్‌లోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా పోషకాహార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం బోనకల్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా తల్లి, పిల్లలకు, కిశోర బాలికలకు పోషకాహార యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా కిశోర బాలికలకు రక్తహీనత గురించి మండల వైద్యాధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిడిఎస్ సిడిపిఓ బాలత్రిపుర సుందరి మాట్లాడుతూ గర్భిణులు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగించుకుని పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే ఆర్యోంగా ఉంటారని, సరైన పోషకాలు అందిస్తేనే జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో నెల రోజుల పాటు పోషణ్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆహారంలో పోషక విలువలు లోపిస్తే పిల్లల శారీరక ఎదుగుదల సరిగ్గా ఉండదని, రక్తహీనత లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, మహిళా శిశు ఆరోగ్య వికాసం సరిగ్గా ఉండదని, ఆకుకూరల్లో అన్ని రకాల పోషకాలు లభిస్తాయని, ఆహారం ద్వారా సరైన పోషకాలు అందితేనే జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ పూర్వం పెరట్లో పండిన కూరగాయాలన తినేవారని గుర్తు చేశారు. పౌష్టికాహారం అందరికీ అందాలన్నదే ఉత్సవాల ఉద్దేశమన్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించిమ వారికి అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే బాలమృతం ప్లస్‌ను ఎంత మోతాదులో ఇవ్వాలో తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ బాల త్రిపుర సుందరి, డాక్టర్ స్రవంతి, సూపర్ వైజర్ రమాదేవి, ఎఎన్ఎం సరస్వతి, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, శిరీష, నాగమణి, రత్నకుమారి, ఆయాలు ఆశాలు, దుర్గ, విజయ, తులసి, లీల, పలువురు గర్భిణుల, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి

*పినపాక, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య ఉద్యమ నేత, తెలంగాణ విమోచన ఉద్యమకారుల్లో ఒకరైన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం మండలంలో అధికారలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తోట సూర్యనారాయణ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బందితో కలిసి వేడుకలు నిర్వహించారు. తొలుత లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో, నిరకుంశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ఉద్యమ నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖులని అన్నారు. ఇలాంటి మహానీయుల సేవా త్యాగాలను గుర్తించి వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్ఐ బాలకృష్ణ, రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, కార్యాలయ సిబ్బంది సురేష్, రోషయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం రాకతో పనుల్లో కదలిక





## వేగంగా ఇల్లెందు అభివృద్ధి..

## మూలన పడ్డ పనులకు మోక్షం..

ఇల్లెందు, సెప్టెంబర్ 21,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పూనుకుంది. ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిననాటి నుండి కోరం కనకయ్య తన మార్కు పాలనను కొనసాగిస్తూ మందగించిన, మూలన పడ్డ పనులకు మోక్షం కలిగిస్తున్నాడు. సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతగా ఇల్లెందు ప్రజలకు సుపరిచితుడు. అంతే కాకుండా ఈ ప్రాంత అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ వస్తున్నాడని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఈ తొమ్మిది నెలల కాలంలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాడు. 2014వ సంవత్సరంలో ఎమ్మెల్యేగా ఉన్ననాటి నుండి నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ఇల్లెందు పట్టణం, ఇల్లెందు మండలం, బయ్యారం, గార్ల, కామేపల్లి, టేకులపల్లి మండలాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టాడు. తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొంత గ్యాప్ వచ్చినా 2023లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించాడు. నిలిచిపోయిన అభివృద్ధి పనులను గాడిలో పెట్టేందుకు నడుంబిగించాడు. నియోజకవర్గంలో ప్రధానంగా ఇల్లెందు మండలంలోని ముకుందాపురం, కట్టుగూడెం, చెన్నంగులగడ్డ రైతులు, కూలీలు, సామాన్య ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు పరిష్కారం చూపాడు. బిటి రోడ్డు నిర్మాణానికి 5కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణానికి పూనుకున్నాడు. ఈ ప్రాంతం నుండి ఖమ్మం వెళ్లాలంటే సుదూరం ప్రయాణం చేయాల్సి ఉంది. పోలాలకు వెళ్లాలన్నా రైతులకు, కూలీలకు చాలా ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. ఈ రోడ్డు మంజూరితో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మేడికుంట నుండి రామచంద్రాపురం గ్రామాలకు వెళ్లాలంటే రహదారి సౌకర్యంలేక సంవత్సరాల తరబడి ఏజెన్సీ జనం నరకం చూశారు. రూ.80లక్షలతో ఇక్కడ కూడా బిటి రోడ్డును మంజూరి చేయించి గిరిపుత్రుల ఈతి బాధలను తీర్చాడు. ఇక పట్టణం విషయానికి వస్తే ఇల్లెందు నడిబొడ్డునున్న బుగ్గవాగు వర్షాకాలంలో పొంగితే సమీప ఇండ్ల ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉండే స్థితి. నీటి ప్రవాహానికి అనేక ఇండ్లు కూలిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఆరు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని బుగ్గవాగు ప్రక్షాళనకు పూనుకొని శాశ్వత పరిష్కారానికి బాటలు వేసి బుగ్గవాగు సమీప ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చనున్నాడు. రూ.13.60కోట్ల రూపాయాలు మంజూరి చేయించి బుగ్గవాడు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడు. ఆర్ అండ్ ఆర్ కాలనీలోని పార్కుకు రూ.80లక్షలతో అదనపు సౌకర్యాలను కల్పించి అందుబాటులోకి తీసుకురానున్నాడు. ఇదే కాకుండా పట్టణంలోని లేక్‌పార్కులో కోటి రూపాయలతో స్విమ్మింగ్‌పూల్, మోడల్ మార్కెట్‌కు రూ.50లక్షలతో ప్రహరిగోడను నిర్మించనున్నాడు. ఇదే కాకుండా నియోజకవర్గం లోని మండలాల్లో కోట్ల రూపాయలు వెచ్చించి సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నాడు. ఇంకా అనేక అభివృద్ధి పనులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించా చారని, రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలు అనేక సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుకో నున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ప్రజా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం: కోరం కనకయ్య, ఎమ్మెల్యే

ప్రజలు, ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతున్నది. ఇప్పటికే ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తున్నది. మహిళలను గౌరవిస్తూ ఉచిత బస్ సౌకర్యం, 200యూనిట్ల లోపు వినియోగిస్తున్న పేదలకు ఉచిత విద్యుత్, సబ్సిడిపై గ్యాస్‌లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తున్నది. అక్టోబర్ నెలలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రజల నుండి దరఖాస్తులు తీసుకుంటాం. ఇలా అనేక రకాలుగా ప్రభుత్వం ప్రజా పాలనతో ముందుకెళుతున్నది. ఇక ఇల్లెందు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నా. పనిచేసే ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు అండగా నిలవాలి.



# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## - క్రీడలకు నెలవుగా రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## - స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్21 - (ప్రభాతవార్త):



పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. ఈనెల 17న ప్రారంభమైన 'స్వచ్ఛతాహీ సేవా' కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లా యువజన క్రీడలు, గ్రామీణా భివృద్ధిశాఖల సంయుక్త ఆధ్వర్యంలో రామచంద్రా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు, పంచాయతీ సిబ్బందితో కలిసి కలెక్టర్ మైదానంలో గడ్డిపొదలు, చెత్తాచెదారాన్ని తొలగించి, శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు కళాశాల విశాల స్థలంలో రన్నింగ్‌ట్రాక్, హాకి కోర్టు, వాలీబాల్ కోర్టు, స్విమ్మింగ్‌పూల్ నిర్మాణాలను చేపడతామని, కళాశాల పూర్వ విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, విద్యార్థుల భాగస్వామ్యంతో కళాశాల మైదానాన్ని క్రీడలకు నెలవుగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లావాసులు తడి, పొడి చెత్తను వేరు చేసి, పారిశుధ్య సిబ్బందికి అందిస్తే వ్యర్థాల నిర్వహణ తేలికవుతుందన్నారు. అందరి సహకారంతో జిల్లాను పరిశుభ్రంగా, ఆహ్లాదభరితంగా మలచుకుందామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో చిన్నారులు ఆడుకునేందుకు పార్కులుగా అభివృద్ధి చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతాహీసేవా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, పంచాయతీ అధికారి చంద్రమౌళి, విద్యాశాఖ సమన్వయకర్త సైదులు, కళాశాల ప్రిన్సిపల్ వనజ, ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో చలపతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలబారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి

## - శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - నిషేధిత గంజాయి రవాణాను అరికట్టడంలో పోలీసు అధికారుల తీరు ప్రశంసనీయం

## - నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు






కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త: ప్రభుత్వ నిషేధిత గంజాయి రవాణాను అరికట్టడంలో బాధ్యతగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల తీరు ప్రశంసనీయమని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లా పోలీసు అధికారులతో నెలవారి సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరదల సమయంలో, నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అంకితభావంతో అహర్నిశలు ప్రజలకు సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యతునఉతలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే విధంగా నమ్మకాన్ని కలిగించారని అన్నారు. కొత్త కొత్త టెక్నాలజీలతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల నుంచి నగదు మాయం చేస్తున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారిగా అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఏవో జయరాజులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా శక్తి కుట్టు కేంద్రంలో టైలరింగ్ హబ్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 63లక్షల మంది స్వయం సహాయక సంఘం మహిళలు కోటీశ్వరులుగా తయారు చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా శక్తి పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఎన్నికల హామీ ప్రకారం గ్యారెంటీలను 100 శాతం అమలు చేస్తున్నామని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ హబ్‌ను మహిళలందరూ ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు వరికూటి మమత, కోశాధికారి ధనలక్ష్మి, ఏపీఎం మడిపల్లి నాగార్జున, తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌కుమార్, గ్రామసంఘం సహాయకులు, పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘం మహిళలు పాల్గొన్నారు.

# సత్వరన్యాయమే కాదు.. సాయం కూడా చేస్తాం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్**



**ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు సత్వరన్యాయమే కాకుండా ప్రకృతి విపత్తు బాధితులకి సాయం కూడా అందిస్తామని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.రాజగోపాల్ అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో 200 మంది వరద బాధితులకి నిత్యావసర సరుకులు, వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వరద బాధితుల నిమిత్తం కొంత సరకు పంపించిందని దానికి అదనంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మరికొంత సేకరించి జిల్లా రెవిన్యూ అధికారి ద్వారా అసలైన బాధితులను గుర్తించి 200 మంది బాధితులకి ఒక్కొటి 1700 రూపాయల విలువైన సహాయం అందిస్తున్నామన్నారు.

ఈ విషయంలో సహకరించిన జిల్లా బార్ అసోసియేషన్, ఇతరులను ఆయన అభినందించారు. వరద బాధితులకు అందించిన సహాయ కిట్ ఒక్కంటిలో చీరె, దుప్పటి, లుంగి, టవలు, 10కేజీల బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు ఉన్నాయని ఈ చిరు కానుకను బాధితులు న్యాయసేవాసంస్థ నుంచి స్వీకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.ఉమాదేవి, వి.అపర్ణ, డి.రాంప్రసాదరావు, ఎం.అర్చ నకుమారి, కె.వి.చంద్రశేఖరరావు, ఎం.కల్పన, కె.దీప, వి.మాధవి, ఆర్.శాంతిలత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఖమ్మం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గణేష్ తదితరులు బాధితులకి సరుకులు అందజేశారు.

**- ముగ్గురు దివ్యాగులకు చక్రాల కుర్చీలు అందజేత -**

బొక్కలగడ్డ ప్రాంతానికి చెందిన ముగ్గురు దివ్యాంగులు వరదలలో తమ చక్రాల కుర్చీలను నష్టపోయిన విషయం వార్త పత్రికల ద్వారా తెలుసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్, జిల్లా సంక్షేమ అధికారి ద్వారా వారికి శనివారం చక్రాల కుర్చీలతో పాటు నిత్యావసర వస్తువుల కిట్‌ను అందజేశారు.

# 28న జాబ్‌మేళా

**జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి**

**ఖమ్మం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు ఎంట్రీ లెవల్ కెరీర్ అవకాశాన్ని అందించడానికి అనేక ప్రసిద్ధ దేశియ, ఎంఎన్‌ఎసి యజమానులు, బ్యాంకింగ్ సేవలు ముందుకు వచ్చాయని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 28న స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాది పొందాలని మాధవి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్**

**కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ విధులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. మండలంలో గర్భిణీ స్త్రీల ఏఎన్సీ రిజిస్ట్రేషన్,ఎన్‌సిడి సర్వే, నిర్వహణ, ఫీవర్ సర్వే నిర్వహణ, వైరల్ జ్వరాల నియంత్రణకు తీసుకుంటున్నచర్యలు ఆసుపత్రిలో అందిస్తున్నవైద్య సేవలు తదితర అంశాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ వైద్యాధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా వైద్య అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో "రెడ్ కలర్ డే" వేడుకలు



**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** స్థానిక శ్రీనగర్ రెజొనెన్స్ స్కూల్‌లో విద్యార్థులకు రంగులపట్ల అవగాహన కల్పించుటకు వారిని ఉత్సాహంగా తయారుచేయుటకు రెడ్‌కలర్‌డే ను విద్యార్థుల ఆటపాటలు కేరింతల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ముఖ్యంగా క్యారట్, బీట్‌రూట్‌ల వంటివి మనం తీసుకునే ఆహారంలో ఎక్కువగా ఉండటం వలన మన శరీరంలోని రక్తం పెరిగి మంచి ఎరువవు రంగును కలిగి ఉంటుంది. అది మంచి ఆరోగ్యానికి నిదర్శనం అని తెలియజేస్తూ ఎరుపురంగు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంచడానికి మనలో ఆధ్యాత్మిక చింతన, ధైర్యాన్ని, సెర్యాన్ని పెంపొందించి బలాన్ని శక్తిని మరియు స్థిరత్వాన్ని కల్గించి నిశ్చింతంగా ఉండేలా చేస్తుందన్నారు. ఎరుపు రంగు ప్రేమకు, దయకు సంకేతం, ఎర్రటి వస్త్రాలు ధరించేవారు ఉత్సాహంగా, ఉల్లాసంగా, చలాకీగా కనిపిస్తారంటూ ఎరుపురంగును ఇష్టపడని వారు నిరుత్సాహంగా కనిపిస్తారంటూ ప్రపంచ మంతా రంగులతోనే నిండి ఉంటుందని విద్యార్థులకు రంగుల పట్ల అవగాహన కల్పించుటకు రంగుల ప్రాముఖ్యతను తెలియజేయుటకు కలర్స్‌డేను నిర్వహించి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు అనుభవపూర్వక జ్ఞానాన్ని అందిస్తూ డూయింగ్ బై లెర్నింగ్ అనే బోధనా పద్ధతి ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామంటూ అందరికి "రెడ్ కలర్ డే" శుభాకాంక్షలు తెలియజేశారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎంఎల్ఏ పాయం

**-ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**

**-బాలికల గురుకుల హాస్టల్ ఆకస్మిక తనిఖీ**

**-మెనూ ప్రకారం విద్యార్థినీలకు భోజనం అందించకపోతే కఠిన చర్యలు -ఎమ్మెల్యే పాయం**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ముందుగా శనివారం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఐటీసీ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన నూతన బస్ షెల్టర్‌ను, మరుగుదొడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్ షెల్టర్ ఆవరణలో మొక్కలను నాటారు. స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా చీపురు పట్టుకొని ఊడ్చారు. అదేవిధంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. రూ.10లక్షలతో నిర్మించి సీసీ రోడ్లను ప్రారంభించారు. అక్కడ నుండి గౌతపురం కాలనీలో సీసీ రోడ్ల ప్రారంభించడానికి మండల కేంద్రాన్ని చేరుకగా కాంగ్రెస్ యువజన నాయకులు భజన ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీగా గౌతమిపురం కాలనీకి చేరుకున్నారు. అనంతరం రూ.10లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం స్థానిక బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంచినీల సమస్య ఉందని, అల్పాహారం, భోజనం, మెనూ ప్రకారం సరిగా పెట్టడం లేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. తక్షణమే హాస్టల్ వార్డెన్‌ను ప్రిన్సిపాల్‌ను పిలిచి భోజనం సరైన సమయంలో పిల్లలందరికీ నాణ్యమైన భోజనం అల్పాహారాన్ని, స్నాక్స్‌ని మెనూ ప్రకారం పెట్టవలసిందిగా అధికారులను ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, విధిగా ప్రతిరోజు పారిశుధ్యం చేపట్టాలని, విద్యార్థినీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలతో కూలిన కాంపౌండ్ వాల్‌ను పరిశీలించి పంచాయతీరాజ్ డిఈకి చరవాణి ద్వారా అంచనా వేసి త్వరగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని బీసీ కాలనీలో మంచినీటి సమస్య ఉందని నీటి నిల్వ కోసం ట్యాంకును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడంతో తక్షణమే స్పందించి ట్యాంక్ నిర్మాణానికి నిధులు అంచనా వేసి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఐటీసీ సంస్థ బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# హక్కులు సాధించే సంఘం ఏఐటీయూసీ

**- సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఏరియా కార్యదర్శి సురేందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :* హక్కులు సాధించే సంఘం ఏఐటీయూసీ అని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఏరియా కార్యదర్శి సురేందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల



సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థ లాభాల నుంచి కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు వాటా ప్రకటించేందుకు కృషిచేయడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ కృషి ఫలితంగానే సింగరేణిలో వివిధ భాగాల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల బోనస్ అని అన్నారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య, కొరివి రాజ్‌కుమార్‌లతో పాటు సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు ఆవుల నాగరాజు, అడబాల ప్రవీణ్, రవి, రాజశేఖర్, సమ్మయ్య, వీరబాబులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



మణుగూరు మండలంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లతో పాటు రామానుజవరం, విజయనగరం, పీవీకాలనీ క్రాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ సతీష్‌కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి సోదాలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోసపాటిట్రస్ట్ ఆర్థికసహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో అనారోగ్యానికి గురైన కె.వెంకట్రాజుకు శనివారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థికసహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు, చక్క బాలు, ఎస్కేటీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హై సేవా

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



మణుగూరు మున్సిపాలిటీలో స్వచ్ఛతా హై సేవా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని నాయుడుకుంట చెరువు వద్ద పిచ్చిమొక్కలు తొలగించి స్వచ్ఛతా ప్రతిజ్ఞ, మారథాన్, ఎస్‌బీఎం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల హైస్కూలు విద్యార్థులు పాల్గొని స్వచ్ఛతా కార్యక్రమంపై మానవహారం నిర్వహించి అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడిలో చెత్తను తొలగించిన అధికారులు

*కరకగూడెం,ప్రభాతవార్త:* స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మండల ఇంచార్జ్ ఎంపీడీవో కుమార్ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు.పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు..



## ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కు అవకాశం కల్పించాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్‌కు మరోమారు అవకాశం కల్పించాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. యాజమాన్యం చేసిన తేదీ మార్పువలన అనేకమంది కార్మికులు సరైన సమాచారంలేక కౌన్సిలింగ్‌కు హాజరుకాలేదన్నారు. ఈ నెల 21కి జరగాల్సిన ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ 20వ తేదీన జరగడం వలన చాలామంది కార్మికులు హాజరుకాలేదని మరో అవకాశం కల్పించాలని కోరారు.

## కొండాలక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



మండల కేంద్రంలోని పద్మశాలీభవన్ నందు మణుగూరు పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్రపోషించిన స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి కొండాలక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, కురి నరసింహారావు, రమేష్, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాండ్ల సురేష్, రవీందర్, వీరంకి వెంకట్రావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కన్వేయన్స్ వాహనడ్రైవర్లకు చట్టబద్ధహక్కు కల్పించాలి

**- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి**

**ఎస్వోటూ జీఎంకు సామాజిక కార్యకర్త వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రైవేటు కన్వేయన్స్ వాహన డ్రైవర్లకు చట్టబద్ధత హక్కు కల్పించాలని కోరుతూ శనివారం మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆధ్వర్యంలో ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం వెంగలరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు వాహన డ్రైవర్లకు ఉచిత యూనిఫాంతో పాటు ప్రమాదభీమా రూ.30లక్షల స్కీంను అమలుచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## సింగరేణి హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మణుగూరు మండలంలోని తిర్లాపురం గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో 211మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ అనురాధ, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్‌రావు, డీవైపీఎం అవినాష్, స్టాఫ్‌నర్సు రూపశ్రీ, రామారావు, మారేశ్వరరావు, నందిని, శ్రీకాంత్, రవి, గ్రామస్తులు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహకరించుకోవాలి

**- టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్‌నాయక్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*



ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్‌నాయక్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలలపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుందన్నారు. కాలంచెల్లిన 2015నాటి రేషనలైజేషన్ నిబంధనలు అమలుచేయాలని చూస్తుందన్నారు. అసంబద్ధమైన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో

**పోలీసుల తనిఖీలు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తన సిబ్బంది పాటు పోలీస్టేషన్ పరిధిలోని సీతారం పురం శివారులో శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు.వ్యక్తుల వివరాలు తెలుసుకుంటూ వారి వెంట తెచ్చుకున్న వస్తువులను క్షున్నంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..తమ నివాస ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించి నట్లైతే స్థానిక పోలీస్టేషన్‌కు సమాచారం అందివాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# అక్రమణలు చేసి నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు: కమిషనర్



## -వార్త కథనానికి స్పందన

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకం పరిధిలో నాలాలపైన, ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ యాదగిరి అన్నారు. శనివారం 'అక్రమంగా నిర్మిస్తాం..ఆపేదెవ్వరు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ ఛైర్మెన్ స్పందించి వార్త ప్రతినిధితో మాట్లాడుతూ ప్రస్తుతం రెండవ వార్డులో నిర్మాణం చేపడుతున్న నిర్మాణంనకు సంబందించి సంబందిత యజమానిని తగిన ఆధారాలు తీసుకుని రావాలని టీపీవో సిబ్బందిని పంపించినా రాలేదన్నారు. టీపీవో అందుబాటులో లేనందునే ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఐనప్పటికీ ఇప్పటికే నోటీసులను జారీ చేశామని రెడ్ నోటీసు జారీ చసి చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్లానర్లు సైతం ఇష్టానుసారంగా టీఎస్ బీపాస్‌లో అప్‌లోడ్ చేస్తున్నారని సరైన ఆధారాలు లేకుండా అప్‌లోడ్ చేస్తే వారిపైనా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇల్లెందులో గ్రౌండ్‌ఫ్లోర్+1కు అనుమతులు తీసుకుని బహుళ అంతస్తులు నిర్మాణ చేపట్టిన వాటిపైనా త్వరలో విచారణ చేపట్టి నోటీసులను జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే ప్లానర్‌లతోని సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతానని అన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## లాభాల వాటాను తీసుకొచ్చింది ఏఐటీయూసీనే



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణిలో లాభాల వాటాకు బాటలు వేసిందే ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ కేంద్రకమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ అన్నారు. శనివారం జీఎం కార్యాలయం జరిగిన ఫిట్ సమావేశంలో వారు మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కంపెనీ ఆర్జించిన రూ.2388.5 కోట్ల రూపాయలలో కార్మికులకు 33శాతం వాటాతో కార్మికులకు రూ.1.88లక్షలు వస్తుందని మిగిలిన 67శాతం వాటా నుంచి కాంట్రాక్టు కార్మికులకు ఒక్కక్కరికి రూ.5వేలు వరద బాధితుల సహాయార్ధం రూ.10.25 కోట్లు యాజమాన్యం వాటా నుంచి చెల్లించుటకు యాజమాన్యం అంగీకరించిందని తలెఇపారు. మొదటి 10శాతంతో ప్రారంభమైన లాభాల వాటా నేడు 33శాతం వరకు కార్మికుల పక్షాన పోరాడి ఇప్పిస్తున్న ఘనత ఏఐటీయూసీకే దక్కుదుందని ఈ విషయాన్ని కార్మికులు గమనించాలన్నారు. కార్మికులకు లాభాల వాటాను పెంచి సకాలంలో ఇప్పించడమే కాకుండా కార్మికుల జీతీల నుంచి ఎలాంటి కోత లేకుండా యాజమాన్యం కోటా నుంచి వరద బాదితుల సహాయనిదికి ఇప్పించిన ఘనత తమ సంఘానిదేనని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులకు మొదటి సారిగా రూ.5వేల లాభాల వాటాను ఇప్పించింది ఏఐటీయూసీనేనని ఏఐటీయూసీ పోరాటాల ఫలితమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షుడు దారి రాజారామ్, ఫిట్ కార్యదర్వి లచ్చిరామ్, అజ్మీరా కిషోర్, వీరన్న, దాట్ల వెంకటేశ్వర్లు, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాపీపై గవర్నర్‌కు పోస్టుకార్డుల అభ్యర్ధనలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకుంటున్న ప్రచారంపై రుణమాఫీ కాని రైతులతో పోస్టుకార్డు ద్వారా గవర్నర్‌కు అభ్యర్ధనలను పంపించినట్లు ఆత్మకమిటీ మాజీ ఛైర్మెన్ ఇల్లెందు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు భావుసింగ్ అన్నారు. శనివారం రొంపేడు గ్రామపంచాయతీకి చెందిన రుణమాఫీ కాని రైతులు వినూత్న రీతిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీపై చేస్తున్న అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు పోస్టుకార్డుల ద్వారా విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తూ రైతులను మోసం చేస్తుందని అన్నారు. రాష్ట్ర రైతులందరికీ రుణమాఫీ చేయాలని కొందరికి చేసి అందరికీ చేసినట్లు ప్రాచరం చేయడం మానుకోవాలని రైతులందరూ ఆగ్రహంగా ఉన్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఇష్టానుసారంగా మాట్లాడటాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మానుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గవర్నర్ స్పందించి రుణమాఫీ కాని రైతులందరికీ రుణమాఫీ చేయించాలని, గ్లోబల్ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## లాభాల వాటా ఒప్పందం ఏఐటీయూసీ కృషి ఫలితమే



టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గని ఐఏటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం కోయగూడెం ఓసీలో జరిగిన ఫిట్ సమావేశంలో వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటి డిప్యూటి ప్రధాన కార్యదర్ని కే సారయ్య బ్రాంచ్ కార్యదర్ని నజీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు... గత 2023,24 సంవత్సరానికి గాను కంపెనీ వచ్చిన లాభాల వాటా నుంచి పర్మినెంట్ కార్మికులకు 33 శాతం లాభాల వాటా నుండి పర్మినెంట్ కార్మికులకు 33 శాతం లాభాల వాటా ప్రకటిందన్నారు. అనేక సంవత్సరాలుగా క్రేటా కార్మికులగా చేస్తున్న పోరాట ఫలితంగా ఉద్యమ ఫలితంగా ప్రస్తుతం కొత్తగూడెం వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంభశివరావు సారధ్యంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కే రాజ్‌కుమార్ కృషితో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 5వేలు చొప్పున హామీలు నేరవేరుస్తామని అన్నారు. సింగరేణి కార్మికుల హక్కులకుకై పోరాడుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహయ కార్యదర్ని కొంగర వెంకటేశ్వర్లు,టీజేఎస్ ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ,ఫిట్ సహయ కార్యదర్నులు షేక్ సర్వర్, బానోత్ బాలాజీ, సామల శ్రీనివాస్, రామకృష్ణ, రామకృష్ణచారి, జీప శ్రీనివాస్, భాషాబోయిన అశోక్, వెంగళ రవి, ఎస్ ఐలయ్య, పెరుగు భాస్కర్, నాగరాజు,శ్రీనివాస్, వెంకటనర్సయ్య, హీరాలాల్, జంపయ్య, జాన్ మొహ్మద్, కిషోర్, అశోక్, ప్రనయ్ కుమార్, ఎల్లా రాకేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి డీఎంహేచ్‌వో భాస్కర్ నాయక్



టేకులపల్లి, ప్రభాతవార్త,సెప్టెంబర్ 21:

టేకులపల్లి మండలంలోని సులానగర్ ఉద్యోగులందరు సమయపాలన పాటించాలని డీఎంహేచ్‌వో భాస్కర్ నాయక్ అన్నారు. టేకులపల్లి మండలంలోని సులానగర్ పీహేచ్‌సీలో శనివారం తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు...పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య విద్యాభోదన తరచూచేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిశుభ్రమైన ఆహారం,నీరు షోషకాహారం తీసుకోవడం వలన పోందే ప్రాధాన్యతలను గాలి ద్వారా వచ్చే అంటూ వ్యాదులను ప్రజలకు అర్థమైయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాదికారి డాక్టర్ కందుల దినేష్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, నర్సింగ్ ఆఫిసర్ జగదాంబ, సూపరైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, కౌసల్య, దానసరి రాంబాబు, అరుణాదేవి పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన ఖాజా

ఇల్లెందు, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:



టి పిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు కాంగ్రెస్(కెకెసి) రాష్ట్ర వైస్ ఛైర్మన్ ఎండి.ఖాజా గౌస్ శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులున్నారు.

## రేపు మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి



ఇల్లెందు, ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇల్లెంద పట్టణం, మండలంలో పర్యటించనున్నారని ఈ పర్యటనని పార్టీ శ్రేణులు, అనుబంద సంఘాల నాయకులు, ప్రజలు జయప్రదం చేయాలని మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియోల్, మండల అధ్యక్షులు పులిసైదులు కోరారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రిగా బాధ్యత తీసుకున్న తొలిసారి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆహ్వానం మేరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు సోమవారం రానున్నారని తెలిపారు. మంత్రి ఘనస్వాగతం పలికేందుకు అందరూ హాజరవ్వాలని అనంతరం బొజ్జాయిగూడెం సమ్మక్క సారలమ్మ వద్దగల ఎస్ఎస్ గార్డెన్స్‌లో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బోళ్ల సూర్యం, మడుగు సాంబమూర్తి, యండి.జాఫర్, సుదర్శన్‌కోరి, ఆరెం కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు వాటా సాధించింది ఇఫ్టూ, ఏఐటీయూసీ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు లాబాల వాటాను సాధించిన ఘనత ఇఫ్టూ, ఏఐటీయూసీలదేని నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, బందం నాగయ్య అన్నారు. శనివారం జేకే సివిల్ కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. సింగరేణిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని అనేక ఉద్యమాలు, ఆందోళనలు, ధర్నాలు చేపట్టామన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభత్వం కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల లాభాల వాటాను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నాట్లు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని ఆందోళనలు చేపట్టినా గత ప్రభుత్వం ఏనాడు స్పందించలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలను పెంచాలని అన్నారు. సీఎండీ బలరాం నాయక్ కార్మికులకు వైద్యసదుపాయం, కార్మికుల వెల్ఫేర్‌ను దృష్టిలో పెట్టారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని కార్మికులకు విదిస్తున్న పెనాల్టీలను తొలగించాలని ఖాళీగా ఉన్న క్వార్టర్లను కార్మికులకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తరుణ్, జతదీశ్, లింగమూర్తి, మంజు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో గుంతలు..!! -ప్రమాదకరంగా మారిన వైనం





### వాహన దారుల ఇక్కట్లు

### చోద్యం చూస్తున్న అధికారులు

*దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలోని పాల్వంచ ప్రధాన రహదారిలోని జయలక్ష్మి థియేటర్ సమీపంలో భారీ గుంతలు వాహన దారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తుంటాయి. గత నెలరోజులుగా ఈ రోడ్డు అద్వానంగా తయారై ప్రమాదకరంగా మారింది. భారీ గుంతలు పడటంతో వాహన దారులు నానా అగచాట్లు పడుతున్నారు. ద్విచక్రవాహన దారులు, కార్లు, బస్సులు, లారీలు ఇలా నిత్యం వందలాదిగా ప్రయాణిస్తున్నప్పటికి గుంతలు పూడ్చే నాదుడే కరువవ్వడం గమనార్హం. పెద్ద పెద్ద గొతులు భారీగా దర్శన మివ్వడంతో వాహన దారుడు వెళ్ళలేని పరిస్థితి. ఈ గుంతలో దిగి ఎక్కే సమయంలో వాహనాలకు కిందభాగాలు దెబ్బతింటున్నాయని పలువురు వాహన దారులు వాపోతున్నారు. మరోపక్క ఈ గుంతలో నీరు ఉండటంతో మరింత ప్రమాదకరంగా ఈ గుంతలు వాహన చోదుకలను ఇక్కట్లకు గురిచేస్తున్నాయి. గత నెల రోజులుగా ప్రధాన రహదారిపై ఈ దుస్థితి నెలకొన్న సంబంధిత ఆర్అండ్బి అధికారులు ఏమి చేస్తున్నారనేది అర్థం కాని పరిస్థితి. నిత్యం ప్రజలు వాహనాలు నడపలేక ఇబ్బందులు పడుతున్నా అధికార యంత్రాంగం అసలు పట్టింపులేక చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అధ్వానంగా ఉన్న దమ్మపేట నుండి పాల్వంచ రహదారి దుస్థితి పట్టించుకునే వారు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ భారీ గుంతలను పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె

### రైతులకు ప్రకృతి వ్యవసాయంపై

### అవగాహన సదస్సు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

నాబార్డు ఆధ్వర్యంలో మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం సందర్శించారు.





మండలంలోని మల్లాయిగూడెం, దిబ్బగూడం, పండువారిగూడెం, రామన్నగూడెం తదితర గ్రామాలలో రైతులు ఈ ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్నారు. కాగా నాబార్డు ద్వారా జరిగిన ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సును జరిపి కెమికల్స్ ఉపయోగించకుండా ప్రకృతి ఆధారంగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించానికి 14 రకాల జీవ రసాయనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను నాబార్డు ప్రతినిధులు వివరించారు. అలాగే అక్కడ నెలకొల్పబడే జీవ వనరుల కేంద్రం అభివృద్ధికి సహకరించాల్సిందిగా ఎమ్మెల్యేను ప్రతినిధులు కోరారు. అనంతరం ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ నియోజకవర్గ రైతుల అభివృద్ధి కోసం భవిష్యత్లో కెమికల్స్ లేకుండా ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి తప్పకుండా అవసరమైన వసతులతో పాటు తోడ్పాటు అదిస్తానని అన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను అందించి వ్యవసాయ అభివృద్ధికి నాబార్డు సంస్థ కృషి చేసి



రైతుల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, నాబార్డు ప్రతినిదులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంకెళ్ళు వేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి లేదు

### - కల్లూరు మండల

### కాంగ్రెస్ నాయకులు

*కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

రైతులకు సంకెళ్ళు వేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి లేదని కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం కల్లూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కల్లూరు మండల ఎన్ఎస్పి ఈఈ కార్యాలయం ఎదుట జరిగిన రైతుల ధర్నాలో ముగ్గురు మంత్రులను విమర్శించడం సరైంది కాదని, జిల్లాని సస్యశ్యామలం చేసింది తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి చిన్న చిన్న కుంటలు, చెరువులు మరమ్మత్తులకు 10, 15 రోజులు పడుతుంటే భారీగా తెగిన ఎన్ఎస్పి కెనాల్ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి



అవుతున్నాయని, మరో రెండు మూడు రోజుల్లో సాగర్ నీరు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. కల్లూరు, పెనుబల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని, ప్రజలు ఇబ్బంది పడకుండా ముందుగానే ఖమ్మం జిల్లా కలెక్టర్ని కలిసి సాగర్ కెనాల్పై క్లారిటీ తీసుకున్నారని, త్వరలోనే సాగర్ ద్వారా నీరు అందిస్తామని విలేకర్లకు తెలిపారు. ఎమ్మెల్యేని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు లేదని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇటీవల కురిసిన వర్షానికి లొ క్క చే య ు క ు ం డా నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని, ప్రతి చెరువును స్వయంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకున్నారన్నారు. వారిని విమర్శించడం సరైంది కాదన్నారు. నాయకులు జిల్లెళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు సంకెళ్ళు వేసే ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

### కేంద్రం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




*దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు, ఎఐటియుసి, సిఐఎఫ్టియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలని మందలపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23వ తేదీన కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపు మేరకు లేబర్ కోడ్ ప్రతులను దహనం చేయాలని కోరారు. కార్మికుల హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రోజు అయిన సెప్టెంబర్ 23ను బ్లాక్‌డే గా జరిపి కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. కావున తహశీల్దార్ కార్యాలయం ముందే జరిగే ధర్నాకు కార్మిక శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, వీరబాబు, ధర్మ, బెజవాడు రాము, రామకృష్ణ, కొప్పుల శ్రీను, దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం చేయాలి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను జారె పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ఈ ఏడాది చివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులతో జారె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### పసుమర్తిని పరామర్శించిన తుమ్మల యుగంధర్



*కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో హైద్రాబాద్‌లో చికిత్స పొంది స్వగ్రామనికి వచ్చిన కల్లూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావును శనివారం తుమ్మల యుగంధర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీనివాసరావు, తురాబ్ అలీ యాకూబ్, కె. బాల నాగేశ్వరరావు, కుంచాల గురవయ్య, బి. రవి, ఎస్‌కె. మైబు, ఉబ్బన గోపాలస్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# రుణాల రెన్యూవల్స్‌తో వడ్డీ రాయితీ

## రైతులు తమ ఖాతాలను కేవైసీ చేయించుకోవాలి సొసైటీ చైర్మన్

*కారేపలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :*

రైతు సోదరులు తమ రుణాలలను తప్పని సరిగా రెన్యూవల్స్ చేసుకోవాలని కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సోసైటీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెన్యూవల్స్ కు రుణమాఫీతో సంబంధం లేదన్నారు. రుణమాఫీ అయినావారు రెన్యూవల్ చేయించుకుంటేనే మాఫీ అయినావారు రెన్యూవల్ చేయించుకుంటేనే మాఫీ పైకం ఇస్తున్నట్లు తెలిపారు. రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ



రాయితీ 3 శాతం వస్తుందన్నారు. కారేపల్లి సోసైటీలో ఇప్పటి వరకు 1310 మంది రైతులకు రూ.5.13 కోట్లు రుణమాఫీ అయిందన్నారు. మాఫీ అయిన రైతులు రెన్యూవల్స్ చేయించుకోని తిరిగి రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. సోసెటీలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రస్తుతం 20.20.0.13, డీఏపీ, 14.35.14, యూరియా, 28.28.0 ఉన్నాయన్నారు. రైతు సోదరులు సోసైటీ ద్వారా లభిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు సోసైటీలోని ఖాతాలకు కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డులోని పేరు, సోసైటీలో ని పేరు ఒకే విధంగా ఉంటేనే రుణమాఫీ వస్తుందని దీనికి రైతులు తమ కలర్ ఆధార్ కార్డులు సోసైటీలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్స కట్ల రోషయ్య, దేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, ఇల్లంగి పాప, కార్యదర్శి బోల్లు హన్మంతరావు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి కొరత

## నీరు లేక రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు

### వాటర్ ట్యాంకర్లుతో నీటి సరఫరా

**ప్రభుత్వాలు మారిన పరిష్కారం శూన్యం**

*కారేపల్లి, సెప్టెంబర్ 21,, ప్రభాతవార్త :*

కారేపల్లి ప్రభుత్వాసుపత్రి పి.హేచ్.సి లో నీటి కష్టాలు తీవ్రతరమవుతున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 16 ఉప కేంద్రాలను కలిగిన మండల ప్రభుత్వ వైద్యశాలలో చుక్కనీరు రాకపోవడం గమనార్హం. నిత్యం వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు, ఇన్ పేషంట్ల, వారి సహా యకులు తీవ్రబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాసుపత్రికి మండలం నుంచి రోజుకు సుమారు వంద మంది వరకు వైద్య సేవల కోసం అవుట్ పేషంట్లు వస్తుంటూరు. గర్భిణులు, బాలింతలు, వారి సహాయకులు ఇనపేషంట్లు ఆసుపత్రిలో సేవలందుకుంటుంటారు. వారితో పాటు ఆసుపత్రి వైద్యలు, నర్సులు, సిబ్బంది దాదాపు 20 మంది వరకు విధుల నిర్వర్తిస్తున్నారు. ఆసుపత్రిలో ల్యాబ్ క్లీనింగ్, మరుగుదొడ్ల



వినియోగం తదితర అవసరాలకు కలిపి దాదావు రోజుకు సుమారు ఒక ట్యాంకరు పైగా నీరు అవసరమవుతుంది. మరుగుదొడ్లకు నీటి సరఫరా లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దావాఖానాలో చుక్కనీరు లేకపోవడం బాధాకరమని ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు తీవ్ర అసహనం వ్యక్తపరుస్తున్నారు. మండల కేంద్రంలోని ఆసుపత్రితోనే నీటి కొరతకు అధికారులు పరిష్కార మార్గం చూపకపోతే, మిగతా ఉప కేంద్రాల పరిస్థితి ఏమిటని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్న శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోతున్నారని, నీటి సమస్యతో తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రోగులు వాపోతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం వైద్యులు డాక్టర్ సురేష్ ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి కొరత సమస్యలపై పలుమూర్లు అధికారుల దృష్టికి తతీసుకెళ్లామని, శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోయారని అన్నారు. గ్రామపంచాయతీ సహకారంతో బీసీ కాలనీకి వెళ్లే పై పులూను ద్వారా ఆస్పత్రిలోకి టాప్ ని ఏర్పాటు చేయించినప్పటికీ నీరు రావడంలేదని అన్నారు. దీంతో శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే సహకారంతో బోరును వేయించినప్పటికీ నీరు పడకపోవడంతో సమస్య అలాగే ఉందని అన్నారు మిషన్ భగీరథ పైపు ద్వారా డైరెక్ట్ కలెక్షన్‌తో ప్రతిరోజు నీరు వచ్చేలా టాప్ ను ఏర్పాటు చేస్తే నీరు నిల్వ చేసుకునే సదుపాయం ఉంటుందని అన్నారు. దీంతో శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే సహకారంతో బోరును వేయించినప్పటికీ నీరు పడకపోవడంతో సమస్య అలాగే ఉందని అన్నారు. మిషన్ భగీరథ పైపు ద్వారా డైరెక్ట్ కలెక్షన్‌తో ప్రతిరోజు నీరు వచ్చేలా టాప్‌ను ఏర్పాటు చేస్తే నీరు నిల్వ చేసుకునే సదుపాయం ఉంటుందన్నారు. శనివారం గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఫోన్ చేసి వాటర్ ట్యాంకర్ పంపించవల్సిందిగా కోరామని డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. ఇలా ప్రతిసారి వాటర్ ట్యాంకర్ తెప్పించుకోవటం ఇబ్బందికరమని మండల అధికారులు చొరవ చూపి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని వైద్యులు కోరారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

*కొణిజర్ల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో గల స్దానిక కొణిజర్ల పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విశులు నిర్వర్తిస్తున్న ఈసం లోకేష్ (45) శనివారం తెల్లవారుజామున 5:30గంటల సమయంలో విధుల్లో ఉండగా గుండెపోటుకు గురై అపస్మారక స్దితిలోకి వెళ్ళగ తోటి సిబ్బంది సీపీఆర్ చేసినా కూడా ప్రయోజనం లేకపోవడంతో చనిపోయాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని, కేసు నమోదు చేసి విచారణ చేస్తామని స్దానిక ఎస్సై జజి సూరజ్ తెలిపి, సహోద్యోగిని కోల్పోవడం బాధాకర మని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనతో ఒక్కసారిగా అటు



కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగపోగా, సిబ్బందిలో విషాదఛాయలు అలుముకున్నవి. హెడ్ కానిస్టేబుల్ లోకేష్ మృతి పట్ల పలువురు నాయకులు,ప్రజలు, సిబ్బంది మాట్లాడుతూ... మంచి మనిషి, మృదుస్వబావి, స్నేహసిలని



కొనియాడి శాంది భద్రతల పరిరక్షణలో సేవలందించడమే కాక చివరికి విధి నిర్వహణలోనే ప్రాణం కోల్పోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడి ఇంత త్వరగా కోల్పోవడంపై విచారం వ్యక్తం చేసి బాదాతప్త హృదయాలతో సంతాపం తెలిపారు.

## తప్పులు తడకలుగా ఓటర్ల జాబితా...

*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో స్ధానిక ఎన్నికల నిమిత్తం ప్రచురించిన ఓటర్ల ముసాయిదా జాబితా తప్పులు తడకగా ఉందని తెలిపారు.ఓటర్ లిస్టులో ఒక వార్డులో నివాసం ఉన్న ఓటరు ఓటు మరో వార్డులో నమోదు కావడం,ఇతర గ్రామ పంచాయితీలు ఇతర మండలాల్లోని ఓటర్లు ముచ్చర్ల గ్రామ పంచాయితీ బూత్ నెంబర్ 234,235లలో నమోదయ్యారని తెలిపారు.ఈ నేపథ్యంలో ఇతర మండలాల్లోని నివాసులైన వారి పేర్లను వెంటనే తొలగించి అన్ని వార్డుల్లో పక్కాగా ఆయా వార్డు ఓటర్లతో వార్డులలో నమోదు చేయాలని కోరారు.తక్షణమే విచారించి ఏలాంటి లోపాలు లేకుండా ఓటర్ లిస్టు తయారు చేయాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహాంరెడ్డి డిమాండ్ చేశారు.లేని యెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కలెక్టర్‌కు రూ.14వేలు చెక్కును అందించిన వైరా భజన బృందం



*వైరా, సెప్టెంబర్21,ప్రభాతవార్త:*

ఖమ్మం వరద బాధితులకు అండగా వైరా శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం అండగా నిలిచి ధాతృత్వం చాటుకున్నారు. ఖమ్మంలో ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు పెద్ద ఎత్తున ప్రజలకు నష్టం జరిగిందని తెలుసుకున్న భజన బృందం సభ్యులు వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ నేను నా ఖమ్మం కోసం అనే కార్యక్రమం చేపట్టడంలో భాగంగా వైరాలోని శ్రీసాయి వాసవి భజన బృందం రూ.14వేలు చెక్కును శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌ను కలిసి శ్రీసాయి వాసవి భజన బృందం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైరా భజన బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా వాసవి భజన బృందం మహిళా సభ్యులు నూకల అన్నపూర్ణ, మాదినేని సునీత, నందిగామ సుజాత, గజ్జల మణి, రాయల విజయలక్ష్మి, మిట్టపల్లి సుధా, సంగిశెట్టి గోమతి, వైరా గాంధీనగర్ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమానికి పెద్దపీట

### ఎమ్మెల్యే పాయం



*పినపాక, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని, అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని భూపాలపట్నం పంచాయతీలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. డప్పువాయిద్యాలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఉత్తమ పంచాయతీగా భూపాలపట్నం ఎంపిక కావడంపై ప్రజలతో పాటు సంబంధిత అధకారులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కృష్ణం రాజు, మాజీ ఉపసర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన స్థానికలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా ప్రతిది అమలు పరిచామని తెలిపారు. ఉచిత ప్రయాణం, సబ్సిడీపై వంటగ్యాస్ అందిస్తున్నట్టు తెలిపారు. అక్టోబర్ 2 నుంచి కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం, ఎంపిడిఓ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఎపిఓ జ్యోతి, ఈసీ వీరభద్రస్వామి, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుమ్మల తనయుడు యుగంధర్‌కు నాయకుల స్వాగతం

## - నాయకులతో మమేకమై ముందుకు సాగిన యుగంధర్

*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*





రాజకీయాల్లో సుదీర్ఘ చరిత్ర కలిగి పరిపాలనలో మచ్చలేని నాయకుడిగా పేరొంది నలుగురు ముఖ్యమంత్రుల మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్‌ను మండల నాయకులు అక్కున చేర్చుకున్నారు. మొన్నటి వరకు యుగంధర్ సమీప బంధువులను నూతన కల్‌లో పరామర్శించగా తుమ్మలకు జిల్లాలోనే ప్రధాన అనుచరుల్లో ఒకరైన జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించడం, ఆయన మరణానంతరం తండ్రితో కృష్ణమూర్తికి సుదీర్ఘ కాలం నుండి ఉన్న బాంధవ్యాలను కుటుంబ సభ్యులతో గుర్తు చేసుకున్నారు. ఆ రెండు కార్యక్రమాలు మినహా మండలంలో ఎక్కడ తిరిగిన దాఖలాలు లేవు. అయితే తండ్రితో పరిచయాలున్న నాయకులతో యుగంధర్ స్నేహ సంబంధాలు కొనసాగిస్తున్నారు. శనివారం యుగంధర్ మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి ఇంటికి వచ్చి రమణమ్మను ఆప్యాయంగా పలకరించి, వీరంరాజుతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. దుండేటి వీరారెడ్డి నాయకులను యుగంధర్‌కు పరిచయం చేశారు. అంతకు ముందు రాయల రాము ఇంట్లో తేనేటి విందు ఏర్పాటు చేయగా రాయల నరసింహారావు సన్మానించారు. యుగంధర్ తల్లాడ పర్యటనకు వస్తున్న విషయం తెలుసుకున్న తుమ్మల అనుచరులు, కాంగ్రెస్ నాయకుల తరలిరాగా, నాయకులు యుగంధర్‌ను ఆప్యాయంగా పలకరించగా ఆయన కూడా చిరునవ్వుతో ఆశ్వాదించారు. ఒక్కమాటలో చెప్పాలంటే తుమ్మలతో నాలుగు దశాబ్దాలకు పైగా సంబంధాలు ఉన్న నాయకులు కూడా యుగంధర్ పర్యటనతో ఎక్కువ మమేకమయ్యారని చెప్పవచ్చు. తుమ్మలను ఏ విధంగా గౌరవిస్తున్నారో తండ్రికి తగ్గ తనయుడిగా యుగంధర్‌ను కూడా నాయకులు కలిసి ఆయనతో మమేకమ్యారు. పరిచయాలు లేని నాయకులతో కూడా అనుభవం ఉన్న నాయకుడిగా మాట్లాడి మెప్పించడంలో యుగంధర్ పరిణితి చెందిన నాయకుడిలా వ్యవహరించగా నాయకులు, కార్యకర్తలు సెల్ఫీల కోసం పోటీపడ్డారు.

# ఆకు కూరల్లోనే విలువైన పోషకాలు

## గర్భిణులు, బాలింతలకు సూచనలు చేసిన సీడీపీవో

*సత్తుపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*



మహిళలు గర్భం దాల్చిన దగ్గరి నుండి మరియు ప్రసవం అనంతరం బాలింతలు ఎంతో పోషక విలువలు ఉన్నటువంటి ఆకు కూరలను తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతంగా ఉంటారని సత్తుపల్లి ఐడిసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్.కనకదుర్గ మహిళలకు సూచించారు. పోషణ అభియాన్ మాసం కార్యక్రమంలో

ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారి పేట సర్కిల్ పరిధిలోని రామానగరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పోషణ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పీవో కనకదుర్గ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆహారం విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కేంద్రంలోకి వచ్చే తల్లులు, పిల్లలు కూడా ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఒక పూట మధ్యాహ్నం భోజనం, కోడిగుడ్డు ,బాలామృతం పోషక విలువలు ఉన్నటువంటి పదార్థాలు తీసుకోవాలని కనకదుర్గ సూచించారు. చికెన్, మటన్ వంటివి తీసుకుంటే అరుగుదలకు చికెన్ 24, మటన్ 48 గంటలు సమయం పడుతుందని, వీటి వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, వీటి స్థానే ఆకుకూరలు తీసుకుంటే త్వరగా జీర్ణ ప్రక్రియ జరిగి ఆరోగ్యంగా ఉంటారని గర్భిణులకు, బాలింతలకు సీడీపీవో సూచించారు. మరింత ఆరోగ్యంగా ఉండేందుకు వివిధ రకాల పండ్లు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండటంతో కడుపులో ఉన్న శిశువు కూడా ఆరోగ్యవంతంగా ఉంటారని గర్భిణులకు, బాలింతలకు సీడీపీవో సూచించారు. కేంద్రంలో ఐదుగురు మహిళలకు సీమంతాలు నిర్వహించగా, కిశోర బాలికలకు ఆరోగ్య విషయాలు, తదితర వాటి గురించి వివరించారు. అనంతరం పోషణ అభియాన్‌పై ర్యాలీ నిర్వహించి తల్లులు, పిల్లలచే సీడీపీవో కనకదుర్గ, సూపర్ వైజర్ మహాలక్ష్మీలు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# పీడీఎస్‌యు స్వర్ణోత్సవ సభలు జయప్రదం చేయండి

*సత్తుపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*



ప్రగతిశీల ప్రజాసామ్య విద్యార్థి సంఘం పీడిఎస్‌యు ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా

సిల్వర్‌జూబ్లీ ఉత్సవాలను ఈనెల 30వ తేదీన హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటిలోని ఠాగూర్ అడిటోరియంలో స్వర్ణోత్సవాలు నిర్వహించ తలపెట్టినట్లు పీడిఎస్‌యు సంఘ నాయకులు శనివారం పత్రికలకు తెలిపారు. ఈ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లి విశ్వశాంతి స్కూల్లో బుర్హాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సంఘ నేతలు పాల్గొని పీడిఎస్‌యు యొక్క అవతరణ ఆ సంఘం విద్యార్థులకు చేసిన సేవలను పలువురు వివరించారు. అనంతరం సభలో ప్రముఖ అడ్వకేట్ కూకలకుంట రవి, అడ్వకేట్ ఆర్. సీతారాములు, పూర్వ విద్యార్థులు చిత్తులూరి ప్రసాద్, ఉదయ్ రాఘవేందర్, శరత్‌లు 50 ఏళ్ల సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సభ యొక్క పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తా శ్రీను, పిల్లి మల్లిఖార్జున్, బెజవాడ శ్రీను, లింగారావు, రెహమాన్, దుర్గారెడ్డి, సతీష్, వై. పుల్లయ్య, కాకినేని శ్రీనివాస్, సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ నవీన్, పూర్వ మరియు ప్రస్తుత పీడిఎస్‌యు విద్యార్థులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# యుక్త వయసు బాలికల నుంచి మంచి పౌష్టికాహారం తీసుకోవాలి



*పెనుబల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

యుక్త వయసు బాలికల నుంచి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ నిర్మల జ్యోతి తెలిపారు. మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామంలో శనివారం పోషణ మాసోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ బాలికలు రక్తహీనతకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భిణీలు ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, బరువు క్రమంగా పెరిగేలా మంచి ఆహారం తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో లోప పోషణతో బాధపడిన పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించి మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ ప్రతాప్ మాట్లాడుతూ తల్లులుంతా మంచి ఆహారం తీసుకోవాలని, కుటుంబ పోషణ బాధ్యత తల్లులదే కాబట్టి మీరు ఆరోగ్యంగా ఉంటేనే అందరూ ఆరోగ్యం ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ మెహరున్నీసాబేగం, తల్లాడ ఏసిడిపిఓ మైబ్‌అలీ, సెక్టార్ సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, అనురాధ, స్కూల్ హెచ్‌ఎం టీచర్లు, మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# మండల స్థాయి పోటీలలో కెజిబివి విద్యార్థినిల ప్రతిభ



*పెనుబల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

ఈ నెల 19వ తేదీ నుండి 20వ తేదీ వరకు పెనుబల్లి మండల లీవ్ స్కూల్ గేమ్స్‌ను టిఎస్ఎంఎస్ మోడల్ స్కూల్ టేకులపల్లి నందు నిర్వహించారు. ఈ మండల స్థాయి పోటీలలో మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనగా, ఈ పోటీలలో కెజిబివి పెనుబల్లి విద్యార్థినిలు పాల్గొని అండర్-14 విభాగంలో కబడ్డి ఆటలో ప్రథమ స్థానం, అండర్ - 14 విభాగం నుండి ఖో ఖోలో ద్వితీయ స్థానం సాధించారు. కెజిబివి స్కూల్ స్పెషలాఫీసర్ సీహెచ్. వెంకట రమణ, పీఈటి ఈ. కృష్ణకుమారి, పాఠశాల సిబ్బంది తదితరులు వారిని అభినందించారు.

# అన్నారుగూడెంలో పోషక మాసోత్సవాలు

*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రం-5లో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అన్నారుగూడెం సెక్టార్ సూపర్‌వైజర్ కె.సత్యావతి పోషకాహారం వలన కలిగే ఉపయోగాల గురించి గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. వయసుకు తగ్గ బరువు, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఇమ్మడి పద్మ, ఆర్. సైదమ్మ, పి.కోటేశ్వరి, కె. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్పి సబ్‌డివిజన్ కార్యాలయం ముట్టడి, ధర్నా, ర్యాలీ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*



ఎండిపోతున్న పంట పొలాలకు వెంటనే సాగర్ జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రైతులు శనివారం నేలకొండపల్లి లోని ఎన్ఎస్పి సబ్‌డివిజన్ కార్యాలయంను ముట్టడించి ధర్నా చేసారు. తొలుత స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి వారు ఎన్ఎస్పి సబ్‌డివిజన్ కార్యాయం వరకు నినాధాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కాలువల మరమ్మత్తుల పేరిట అధికారులు సాగర్ నీరు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారని వారు ఆంధోళన వ్యక్తం చేసారు. నీరు సరఫరా లేకపోవడం వలన పంటలు ఎండి పోతున్నాయని వారు ఆవేదన చెందారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు నినాధాలు చేసారు. వరదలలో కొట్టుకుపోయిన పొలాలకు ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని, మేట వేసిన పొలాలకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రభుత్వ నిర్లక్ష్యం వలన సాగునీరు రాక ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25వేలు సహాయంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. అనంతరం, ఎన్ఎస్పి ఏఈకి వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, దుగ్గి వెంకటేశ్వర్లు, ఎడ్ల తిరుపతిరావు, మందడపు మురళీకృష్ణ, శీలం అప్పారావు, చింతలపాటి భాస్కర్, యలమద్ది లెనిన్, బొడ్డు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండల క్రీడల ఛాంపియన్ బాణాపురం ప్రభుత్వ పాఠశాల

*ముదిగొండ సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*





స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ముదిగొండ మండల స్థాయి క్రీడల పోటీలు స్థానిక జడ్‌పిహెచ్ఎస్ బాణాపురంలో గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. జడ్‌పిహెచ్ఎస్ బాణాపురం పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి 09 విభాగాల్లో పథకాలు సాధించి ముదిగొండ మండల క్రీడల ఛాంపియన్‌గా నిలవడం జరిగింది. 1. సీనియర్ గర్ల్స్ ఖోఖో విన్నర్, 2. సీనియర్ గర్ల్స్ వాలీబాల్ విన్నర్, 3.జూనియర్ గర్ల్స్ ఖోఖో రన్నర్, 4.జూనియర్ గర్ల్స్ వాలీబాల్ రన్నర్, 5.జూనియర్ బాయ్స్ ఖోఖో రన్నర్, 6. జూనియర్ బాయ్స్ వాలీబాల్ రన్నర్ 7. సీనియర్ బాయ్స్ ఖోఖో విన్నర్, 8. సీనియర్ బాయ్స్ వాలీబాల్ విన్నర్, 9. సీనియర్ బాయ్స్ కబడ్డీ విన్నర్, మండల స్థాయి క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ చూపిన 20 మంది విద్యార్థులు జోనల్ లెవెల్ (ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం మండల్స్) కు ఎంపికైనారు. నిత్య సాధన, మంచి క్రీడా శిక్షణ, క్రమశిక్షణ తో 2018 నుండి నేటి వరకు మండల స్థాయి క్రీడా పోటీల్లో తమ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. ప్రతి సంవత్సరం ఛాంపియన్లుగా నిలుస్తున్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి క్రీడా పోటీల్లో ఛాంపియన్లుగా నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం , గ్రామస్థులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఆకాంక్షించారు.

# కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

*కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం జ్వరాలు ఎక్కువగా ఉన్నందున జ్వరాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై ప్రధానంగా తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశంను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు నివేదించారు. వెనుకబడిన విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చి రాబోయే తల్లిదండ్రుల సమావేశానికి విద్యార్థుల ప్రగతి మెరుగ్గా ఉండేటట్లు చూడాలని తల్లిదండ్రులు సూచించారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని నూరు శాతం ఉండేటట్లు తల్లిదండ్రులు సహకరించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. అలాగే శుభ్రత, పరిశుభ్రత విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా చూడటంలో తల్లిదండ్రులు ప్రధాన పాత్ర పోషించలని, ఇంటి దగ్గర పిల్లలకు చదువుకోవడానికి ఒక మంచి వాతావరణం కల్పించాలని, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని, చదువుతోపాటు క్రమశిక్షణ, ఉన్నత విలువలు వారి ప్రవర్తనపై దృష్టి పెట్టాలని, మంచి పౌరులుగా తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రుల సహకారం అవసరమని అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, మంచి ఆరోగ్యం పొందాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏ.చక్రవర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి. రమాదేవి, గ్రామ సెక్రటరీ రాంప్రసాద్, ఉపాధ్యాయులు ఎస్. కృష్ణబాబు, సీహెచ్. వీరాస్వామి, కె. విజయకుమార్,గ్రామ పెద్దలు ఎం. రామకృష్ణ, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు.... ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... గంటా రామకృష్ణ (39) గత కొంతకాలంగా మద్యంకు బానిసైయ్యాడు.ఈ విషయమై భార్య శ్రావణి ప్రతిరోజు మందు ఎందుకు తాగుతున్నావని అడిగినందుకు మనస్థాపన చెంది పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య శ్రావణి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం


## రైతుల సంక్షేమం, సంఘం అభివృద్ధే ధ్యేయం



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమం, సంఘం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరతి సంఘం జనరల్‌బాడీ సమావేశం ఆసంఘం అధ్యక్షుడు కోటి సైదారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత జనరల్‌బాడీ సమావేశంలో చేసిన తీర్మానాలను ఆసంఘం సిఇవో ఖమ్మం వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. అనంతరం, సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ డైరక్టర్‌లు మన్నె కృష్ణారావు, మైసా శంకర్, నంబూరి సత్యనారాయణ, కనపకబండి కనకరాజు, తీగ రమణయ్య, కొమ్మినేని అనీల్‌కుమార్, కూసూరి సత్యనారాయణ, సొసైటి సిబ్బంది కనపర్తి నాగేందర్‌రావు, రేపాల నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక, శాస్త్రీయ విలువలను పెంపొందించుకోవాలని ఆమె చెప్పారు. క్రమశిక్షణ కల్గి ఉండి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆమె చెప్పారు. విద్య ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి చెప్పారు. కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ డాక్టర్ బివిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఏదైనా ప్రశ్నునుంచే మొదలు అవుతుందని అన్నారు. విద్యార్థులు చదువులను నిరర్ధకం చేసుకోవద్దని, పుస్తక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిగొండలో అడిషనల్ కలెక్టర్ పర్యటన

*ముదిగొండ సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :*



ముదిగొండ తాహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ మధు సూదన్ నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దరణి దరఖాస్తుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి చేయాలని తాహశీల్దార్ సునీత ఎల్జిబెత్ కు సూచించారు.


సౌత్ ఇండియా
షాపింగ్ మాల్
సకుటుంబ
సమేతంగా అందర్నీ
ఆత్మీయంగా
ఆహ్వానిస్తోంది
షోరూం ప్రారంభకులు
Sri. Kunamneni Sambasiva Rao garu
Member of the Telangana Legislative Assembly, Kothagudem
కొత్తగూడెంలో
సరికొత్త షాపింగ్ ప్రపంచం...
SOUTH INDIA shopping mall
ఉ॥ గం. 10.30 లకు
నేడే
గొప్ప ప్రారంభం
కాస్ట్ to కాస్ట్ సేల్
CELEBRITY GUESTS
ప్రముఖ సినీనటి ( డీజే టిల్లు ఫేమ్)
కుమారి నేహా శెట్టి గారు
ప్రముఖ సినీనటి (మంగళవారం ఫేమ్)
కుమారి పాయల్ రాజ్‌పుత్ గార్లచే
తక్కువ ధరలు
అబ్బురపరిచే డిజైన్లు అంతర్జాతీయ ఫ్యాషన్స్
లక్షల వెరైటీలు
కేవలం 150 రూ. నుండి మొదలు
ముఖ్య అతిథులు
Smt. Seetha Laxmi
Muncipal Chairperson, Kothagudem
Sri. K Chandrashekar Rao
Ex ZP Chairperson
Smt. Badavath Shanthi
Ex MPP, Chunchupalli
Smt. Badavath Suguna
Ex Sarpanch, NK Nagar
Sri. Banoth Govindu
Ex Sarpanch, Vidyanagar
SOUTH INDIA shopping mall
విద్యా నగర్ కాలనీ, కొత్తగూడెం
1800 570 0999 CALL US
Shop Online 24x7 @ www.SISMO.in | Follow us on: SouthIndiaShoppingMalls SouthIndiaShopping

# సత్తుపల్లి,వేంసూరు మండలాల్లో పర్యటించిన మంత్రి తుమ్మల తనయుడు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*

జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు, ప్రముఖ వైద్యులు రాష్ట్ర వ్యవసాయశాఖ,సహకార మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు తనయుడు డా. తుమ్మల యుగేందర్ నియోజవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో శనివారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. నియోజకవర్గంలోని సత్తుపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నాయకులు మాతృమూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతి చెందగా, సత్తుపల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లి అన్నపూర్ణమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివనాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారుడు చల్లగుండ్ల నర్సింహారావును, వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అదే విధంగా మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలోగల శరత్ కుమార్ కుటుంబాన్ని,



మండలంలోని కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు అత్తగారు తాళ్లూరి చిట్టెమ్మ మృతి చెందగా, ఆమె చిత్ర పటానికి యుగేందర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే వేంసూరు మండలంలోని లింగపాలెం గ్రామానికి చెందిన నున్నా రంగారావు, మరియు వేంసూరులోని తోట రాజమ్ము , కొండగట్ల గ్రామంలో మోరంపూడి నర్సింహారావు, కుంచపర్తి మరియు చిన్న మల్లేల గ్రామంలో, భరణిపాడు, దిద్దుపూడి గ్రామాల్లో విస్తృతంగా



పర్యటించి అనారోగ్యానికి గురైన మురియు ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను తుమ్మల యుగేందర్ పరామర్శించారు. ఈ పర్యటనలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు, ఫైజుద్దీన్, రామిరెడ్డి, తుమ్మల శ్రీనివాసరావు, వినుకొండ కృష్ణ, దొడ్డా గోపాలరావు, ఉడతనేని అప్పారావు పై మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# కుటుంబ సభ్యుల నిర్ధారణ పర్యవేక్షించిన జెడీఏ, ఏడిఏ

*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు రైతు వేదికలో రైతు రుణమాఫీ పథకానికి సంబంధించి రేషన్ కార్డు లేని వారికి రుణమాఫీ యాప్ ద్వారా వచ్చిన లిస్టులో ఉన్న రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయు కార్యక్రమంను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య,ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు.





కామేపల్లి మండలంలో సుమారు 550మంది రైతులు ఈ రుణమాఫీ యాప్ నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాల్సి

ఉన్నదని వారందరూ కూడా ఒరిజినల్ ఆధార్ కార్డులు జిరాక్స్‌లతో గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం వస్తున్న వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి ధృవీకరణ పత్రం పూర్తి చేసి

కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసుకోవాల్సిందిగా కోరారు.అనంతరం జాస్తిపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో ఉన్న పత్తి, వరి పంటలను పరిశీలన చేసి రైతులకు పత్తి, వరి పంటలలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు.ఈ కార్యక్రమలో వ్యవసాయ అధికారి బి.తారాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు పి.వేదిత,



జి.ఉష, ఏ.రవికుమార్, రైతులు బాణోత్ మున్న నాయక్,ధరావత్ సురేష్, గోపికృష్ణ, రామదాసు, వీరన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పైడిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రాజుగుంపు అంగన్‌వాడీ కేంద్రం వద్ద పోషకాహారంపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలతో జరిగిన అవగాహన సదస్సులో సూపర్‌వైజర్ సుశీల మాట్లాడుతూ ... ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలు సీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు కే.పద్మావతి, బి.కనకమ్మ, కే.పద్మావతి పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారిణికి ఏఎస్పీ సత్కారం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో జరిగినటువంటి ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియంలో ఈ నెల 19,20 తేదీలలో జరిగిన 10వ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాచలంకు చెందిన ఎస్కె అమ్రీన్, మడకం శ్రీవిద్యదొరలు 16 సంవత్సరాల విభాగంలో ప్రతిభ చూపారు. ఎస్కె అమ్రీన్ త్రోలో 35.95 మీటర్స్‌కు విసిరి బంగారు పథకాన్ని కైవసం చేసుకోగా శ్రీవిద్యదొర 80 మీటర్‌లో హడ్డిల్స్ 13.1 సెకండ్‌లో పరుగెత్తి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. వీరి ఇరువురిని ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ శనివారం అభినందించారు.

## జోనల్ గేమ్స్‌ను విజయవంతం చేయండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు చెందిన అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అండర్ -14, అండర్ -17 జోనల్ లెవెల్ ఆటల పోటీలు విజయవంతం చేయాలని దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి 24 వరకు ఆర్లగూడెం గ్రామంలో ఉన్న ఏహెచ్ఎస్ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ జోనల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈ జోనల్ గేమ్స్‌లో పాల్గొనుటకు అర్హులని, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, షాట్‌ఫుడ్ మొదలైన అంశాలలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన వారికి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. జోనల్ లెవెల్ గేమ్స్‌ను విజయవంతం చేయాలని పలువురు పీఈటీలు, పీడీలు, హెచ్ఎంలు, కాంప్లెక్స్ హెచ్ఎంలను దుమ్ముగూడెం ఎంఈవో ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అదే పాఠశాలలో ప్రాథమిక విద్యను 2002 -2003 సంవత్సరంలో 5వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులను విద్యార్థుల కోసం లెర్నింగ్ మెటీరియల్, లెర్నింగ్ చాట్స్, అందించారు. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సుశీలకు, ఆ చార్టులను అందించారు. పూర్వ విద్యార్థులు వారికి చదువు నేర్పిన తమ్మిశెట్టి శేఖర్‌బాబు మాస్టర్ జ్ఞాపకార్ధం రూ.2000ల మెటీరియల్, రూ.5వేల విలువ చేసే రంగులను పాఠశాలను వేయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మద్ది ప్రవీణ్‌రెడ్డి, పిల్లంపల్లి సురేష్, గుడ్ల శివారెడ్డి, జీరి అన్వేష్‌రెడ్డి, శిరపు సంజయ్‌కాంత్‌రెడ్డి, గోసుల చిరంజీవి, బానోత్ సుమబిందు, హవ్వారి రాగసుధ, కరణం సత్యవాణి, అచ్చి శృతి, జీరి సౌమ్య, రోకళ్ళ సంధ్యారాణి, కోడి పావని, డింగి సందీప్‌రెడ్డి, శ్రీకాకులపు మురళి, పిట్ట శ్రీలక్ష్మి, మద్ది జ్యోతి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని అబివృద్ధి పనులకు తోడ్పాటు అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.

## దయానీయ సమస్యను పరిష్కరించిన తహసిల్దార్



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో ఎప్పటి నుండో పరిష్కారం కాకుండా ఉన్న డ్రైనేజీ సమస్యను దుమ్ముగూడెం తహసిల్దార్, తూరుబాక గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మామిడి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో డ్రైనేజీ సమస్యను శనివారం పరిష్కరించారు. గ్రామంలో వర్షం నీరు నిల్వ ఉండి గ్రామ ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవ్వడంతో దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్ తూరుబాక గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఉబ్బా శ్వేత ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో జేసీబీతో కాలువ తీయించి నిల్వ నీరును తొలగించారు. గ్రామంలో ఉన్న సమస్య పరిష్కారం ఇవ్వడంతో గ్రామస్తులు తహసిల్దార్‌ను, పంచాయతీ సిబ్బందిని అభినందించారు.

## పాఠశాల కార్యక్రమాల్లో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

పాఠశాలలో ప్రతి నెల నిర్వహించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల



సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా భాగస్వామ్యం కావాలని నర్సాపురం ఉన్నత పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. నర్సాపురం పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ కార్యాలయ సీఎంవో సైదులు, యూనిసెఫ్ జిల్లా ప్రతినిధి నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. సమావేశంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించే అవకాశం ఉంటుందని, ప్రతి నెల జరిగే సమావేశంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు అవ్వాలని ఆయన తెలిపారు. జిల్లా అధికారులు సైదులు, నిర్మల మాట్లాడుతూ ... విద్యార్థుల్లో పరిశుభ్రతను పాటించి, భోజనానికి ముందు చేతులు ఏ విధంగా శుభ్రం చేసుకోవాలో మెలకువలను తెలియజేశారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం స్టాఫ్ సెక్రటరి చిలకమర్రి శ్రీనివాస్, తల్లిదండ్రులతో స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. జిల్లా అధికారులు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటలను పరిశీలించారు.

## -పాఠశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను, ముళ్ల పొదలను గ్రామపంచాయతీ, సిబ్బంది సహాయంతో పాఠశాల ఆవరణంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం

**దుమ్ముగూడెం, :** లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో కొలువై ఉన్న విఘ్నేశ్వర మండపంలో శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా శనివారం అన్నదానం నిర్వహించారు. లడ్డూ ప్రసాదాన్ని నంబూరి సురేష్, పాలాడి సూర్యప్రభాకర్‌రావు, కొవ్వూరి రమాదేవిలు రూ.15,516లకు దక్కించుకున్నారు.